


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 23 ఏప్రిల్ 2025 16 పేజీలు


### పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల

# లబ్ధిదారుల ఎంపిక




- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

### ఇంటర్మీడియట్-2025 ఫలితాలలో

# శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయభేరి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో







### రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో

# ఇంటర్ ఫలితాల్లో "అల్ఫోర్స్" జయకేతనం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో


**SVJC, The exemplary of Success in Inter Results**

Sr. BiPC 994 E. Dileep H.No. 2535201673

Sr. BiPC 992 J. Padmasri H.No. 2535207673
Sr. BiPC 992 D. Spoorthi H.No. 2535206405
Sr. MPC 992 P. Likitha H.No. 2535202087
Sr. MPC 992 M. Spurthi H.No. 2535211968
Sr. MPC 991 S. Rishika H.No. 2535210616
Sr. MPC 989 T. Likhith Goud H.No. 2535201801
Sr. BiPC 989 K. Rohini H.No. 2535210333
Sr. BiPC 988 E. Harshitha H.No. 2535202216
Sr. MPC 988 R. Meghana H.No. 2535203787
Sr. MPC 988 K. Karthik H.No. 2535204588
Sr. MPC 987 S. Lavanya H.No. 2535204656
Sr. MPC 987 M. Thrinija H.No. 2535200960
Sr. MPC 987 S. Rakshitha H.No. 2535206885
Sr. CEC 968 M. Vaishnavi H.No. 2535201530

Jr. MPC 468 Ch. Rajashekar Reddy H.No. 2535109035

Jr. MPC 466 B. Srinithya H.No. 2535101878
Jr. MPC 466 B. Vennela H.No. 2535109256
Jr. MPC 465 B. Harini H.No. 2535111896
Jr. MPC 464 N. Arunteja H.No. 2535106891
Jr. MPC 464 L. Manoj H.No. 2535110671
Jr. MPC 463 K. Sahasra H.No. 2535114687
Jr. MPC 463 Sk. Thamanna H.No. 2535111592
Jr. MPC 462 J. Sunil H.No. 2535109714
Jr. MPC 462 A. Harshavardhan H.No. 2535108071
Jr. MPC 462 P. Sanjana H.No. 2535103667
Jr. BiPC 437 P. Sahasra H.No. 2535114360
Jr. BiPC 437 D. Shiva Kumar H.No. 2535102924
Jr. BiPC 435 O. Srinidhi Yadav H.No. 2535103822
Jr. BiPC 434 M. Spandana H.No. 2535110812
Jr. BiPC 434 Aniketh Mishra H.No. 2535111593
Jr. BiPC 432 L. Srivalli H.No. 2535104934
Jr. BiPC 431 B. Ruchitha H.No. 2535105466
Jr. BiPC 430 N. Niharika H.No. 2535106655

*and many more...*

SVJC

SVJC

SRI VENKATESHWARA JUNIOR COLLEGES

970 471 9111, 91770 11160, 98489 51775, 970 471 4111

BOYS CAMPUS : Matha Manikeshwari Complex, Railway Station Road, Karimnagar. Ph : 8978511090, (College Code: 35202)
GIRLS CAMPUS: Vavilalapally, Karimnagar. Ph : 0878-2222449, (College Code: 35212)



SREE CHAITANYA JUNIOR COLLEGES
KARIMNAGAR

IPE - 2025 ఫలితాలలో "శ్రీ చైతన్య" ప్రభంజనం.
అత్యధిక మార్కులతో విజయభేరి మ్రోగించిన మా విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు

HEARTY CONGRATULATIONS




& Many More...

OUR CAMPUSES
CHRISTIAN COLONY BHAGATHNAGAR | MANKAMMATHOTA BSNL BUILDING | THIMMAPUR | REKURTY | RAMNAGAR

Follow us on
sreechaitanya.official
sreechaitanya_official
SREECHAITANYAEI
sreechaitanya_official

ADMISSIONS OPEN 2025-2026

COURSES OFFERED
M.P.C — JEE MAINS, ADVANCED & EAPCET
Bi.P.C — NEET & EAPCET
C.E.C — CA FOUNDATION
M.E.C — CA FOUNDATION
LONG TERM AND SHORT TERM COACHING FOR — IIT, JEE & NEET



M.RAMESH REDDY
CHAIRMAN B.E, M.B.A
Sree Chaitanya Educational Institutions

FOR ADMISSIONS CALL : 98485 87584, 99123 49038, 90009 93705, 98490 72929
Central Office: Y.N Rao Complex, Opp: Mission Hospital, Christian Colony, Karimnagar

# ఇంటర్మీడియట్-2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయభేరి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్-2025 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీ యమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాల ను రాబట్టారు. అంకిత భావంతోకృషి చేస్తే... సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతి భావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితా లలో యం.పి.సి విభాగంలో 1000 గాను ఆర్ వైష్ణవి 993, ఎ.లాస్యికా 992, జి.శ్రీనిత్య 991, పి. భరత్ రెడ్డి 991, ఇ.అకిరానందన్ 991, బైపిసి విభాగంలో ఎ. అభ్యుదయ 994, ఎన్.భార్గవి 992,పి.స్ఫూర్తిశ్రీ 990,బి.రోహిత్ 990,సిఇసి విభాగంలో ఎ.మధు మిత 961, యంఇ సి విభాగంలో మెరుగు భానుప్రకాశ్ 951, మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు ఎ.లక్ష్మీహసిని 468, జి.శ్రీహిత 467, పి.హసిని రావు 467, యం.సాత్విక 467, జి.శ్రీనిధి 467, కె.మైత్రి 467, 466 నందు 22 విద్యార్థులు, 465 నందు 14 విద్యార్థులు బైపిసి విభాగంలో ఈ. అఖిల 437, ఔష సినివాసన్ 437, యస్ విష్ణు 436, వి.లహరి 436, అర్ అక్షయశ్రీ 436, సిహెచ్. కార్తిక్ 436, 430 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 13, యంఇసి. విభాగం లో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470, సిఇసి విభాగంలో టి. హరిణి 492, కె. అంజలి 491 మార్కులు సాధించారు.నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందిం చాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్గా నిలవ డం సంతోషంగా ఉంద న్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యతకు బాటలు వేస్తు న్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యు త్తమ బోధన విద్యార్థులు పట్టుదల, అహర్నిషలు కృషి ఫలితంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు, అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్,ఐఐటి జెఈఈ తదితర పోటీ పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణివ ఋత్యాలుగా నిలుస్తున్నా రని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్ర మంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ , మోహన్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో

# ఇంటర్ ఫలితాల్లో "అల్ఫోర్స్" జయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారని అల్ఫోర్స్" విద్యాసంస్థల చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సీనియర్ ఇంటర్మీడియట్ Bi.P.C విభాగంలో 1000 మార్కులకు గాను జె. అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది. 11 మంది విద్యార్థులు 990, అపై మార్కులు సాధించారు. M.P.C విభాగంలో 1000 మార్కులకు కె. రుత్విక్ 996 రాష్ట్రములో అత్యున్నత స్థానంలో నిలవగా పి. శ్రీనిత్యరెడ్డి 995 యమ్. రుత్విక 995, ఎ. లక్ష్మీ ప్రసన్న 995, ఎస్. సేవిత 994, వి.ఋషికేష్ 994, యమ్. అక్షత 994, వి.సాహితి 994 ఎస్. కార్తికేయ 994. జి. లక్ష్మీప్రసన్న 994. కె. వర్షిణి 994, యమ్. కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నతస్థానంలో నిలిచారు. 128 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు, 900 ఆపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 2293 సాధించడం విశేషం అని అన్నారు .M.E.C విభాగంలోను 1000 మార్కులకు గాను వి. అక్షయ్యుర్ధన్ 988. వి. రిషీత 988, మార్కులు సాధించారు. C.E.C విభాగంలోను 1000 మార్కులకు గాను బి. గ్రీష్మా 987 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో M.P.C విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. లహరి 468 హఫ్సహస్నాన్ 468, తహూరా నూర్ 468. టి. అన్విత రేడ్డి 468 సి. హెచ్. అమతౌరాజ్ 468, పి. కిర్తిశ్రీ 468, జె. ప్రసూనాశ్రీ 468 ఎన్. క్రిష్ణవేణి 468, జి. తరుణ్ 468, డి. నాగాసాగర్ 468, జె.ప్రణవ్జ 468, జి. సూర్యప్రకాశ్ 468, ఎ. శశివర్ధన్రెడ్డి 468, ఎల్. హాసిని 468, యమ్. శ్వేత 468, కె. పల్లవి 468, కె. అనుపమ 468, ఏ నిచిత 468, జి. తరుణ్ 468 జి. లక్ష్మీప్రియ 468 ఎ మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యు త్తమ స్థానంలో నిలిచారు. 66 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు అని అన్నారు. Bi.P.C విభాగంలో 440 మార్కులకు గాను నభిలాతరీమ్ 438, జోహ మహవీష్ 438, సామాపిర దోష్ 438 మార్కులు సాధించారు. 10 మంది విద్యా ర్థులు 437 అపై మార్కులు సాధించారు.M.E.C విభాగంలో 500 మార్కులకు గాను ఆర్. చిద్విలాస 491, మార్కులు, C.E.C విభాగంలో 500 మార్కులకు గాను పి. భవజ్ఞ 493 మార్కులు సాధిం చారు అని తెలిపారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవ చ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృష్టించ వచ్చు దానికి నిదర్శనం నేటి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వీతియ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను అని అన్నారు.ఇటివల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా ఆల్ఫోర్స్ అణీ ముత్యాలను , వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తూన్నానీ అన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభు త్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొద టి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శ కంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రా ల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహా యం చేస్తుంటే మన తెలంగాణ ప్రభు త్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుం దని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజ కవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశలోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జీ3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.



# రైతుల కోసం ప్రత్యేక చట్టం భూభారతి చట్టం

**- భూభారతి చట్టంలో అక్రమాలకు తావు లేదు - భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య చందుర్తి**

రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ప్రత్యేక చట్టం భూభారతి చట్టం అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంగళవారం రోజున జరిగిన భూభారతి అవగాహన సదస్సులో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో గతంలో ఉన్న వన్ బీ రికార్డులను పొందుపరచడం జరిగిందని మార్పుల చేర్పులకు అవకాశం లేకుండా పోయిందని అనేక తప్పిదాలు జరిగినాయి అని రైతులకు సంబంధించిన భూపట్ట సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ వ్యవస్థకు సంబంధం లేకపోయిందని వ్యవస్థ వలన రైతులకు అనేక సమస్యలు ఏర్పడి ఇబ్బంది జరుగుతుందని రైతుల భూ సమస్యలను తీర్చుటకు భూభారతి చట్టాన్ని




తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటు చేసిందని ఇట్టి సమస్యను ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని అన్నారు. భారతదేశంలో ప్రతి వ్యక్తికి ఆధార్ ఏవిధంగానైతే ఉంటుందో తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టంలో ప్రతి రైతుకు భూదాన్ నెంబర్ను కేటాయిస్తుందని ఈ చట్టం ద్వారా సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ అధికారులకు అప్పిలు చేసుకున్నట్లయితే 30 రోజులలోపు సమస్య పరిష్కారం అవుతుందని భూభారతి చట్టంలోని అంశాలను కలెక్టర్ స్వయంగా చదివి రైతులకు వినిపించి భూభారతి చట్టంలోని అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు ధరణిలో అనేక సమస్యలు ఉండేవని ఇప్పుడు అలాంటి సమస్యలకు తావు లేకుండాభూ అక్రమాలకు తావు లేకుండా ఈ చట్టంలో రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలు తీర్చుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు మర్రి కృష్ణ, కత్తి శంకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు చింతపంటి రామస్వామి, గొట్టే ప్రభాకర్, భీమరాజు కనక రాజు, శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, రైతు సంఘాల నాయకులు, మహిళా రైతులు, రైతులు, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వేసవికాలంలో దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో దొంగతనాల నియంత్రణకు ప్రజలు పోలీసు శాఖ వారి సూచనలు పాటించాలని కోరారు. వేసవికాలంలో పిల్లలకు సెలవులు ఉండడంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున దొంగలు ఈ సమయంలోనే తమ చేతివాటం ప్రదర్శిస్తారని అన్నారు. ఇతర ప్రాంతాలకు ప్రయాణించేవారు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, సమీప ఇళ్లవారికి చెప్పి వెళ్ళడంతో పాటు ఇంట్లో, ఇంటి బయట లైట్లు వేసి ఉంచాలన్నారు. దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ తరపున ఎస్పీ పలు సూచనలు చేశారు.

**- దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ సూచనలు**



ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును భద్రపర్చుకోవాలి లేదా బ్యాంక్ లాకర్లో భద్ర పర్చుకోవడం క్షేమం. వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి. అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలి.బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలి. ఇతర ప్రాంతాలకు విహారయాత్రలకు వెళుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు చేయరాదు.విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి.ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు.ఇంటిలోపల మరియు బయట లైటు వేసి వుంచాలి.అపార్ట్మెంట్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ను తప్పక ఏర్పాటు చేసుకోవాలి. సంబంధిత పోలీస్ స్టేషన్, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు సమాచారం ఇవ్వాలి. ఆయా అధికారుల మొబైల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.ప్రజలు పోలీసులు సమన్వయం కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించుకోగలము.ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి. కాలనీలోగాని, అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా డయల్ 100 సమాచారం అందించాలి.

# సారు..అంబులెన్స్ కావాలి.. అందుబాటులో లేదు ఆగండి!

**- వారంలో ఏదైనా రెండు రోజుల్లో అందుబాటులో లేని వాహనం**

**- అత్యవసర కేసులు తరలించడంలో తీవ్ర జాప్యం - సమయానికి రాదు.. ప్రాణం నిలపదు**

**- ఆందోళనలో ప్రజలు.. పట్టించుకోని అధికారులు**

**- రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు అందుబాటులో ఉన్న లేదన్న వైనం**

**సూర్య, ముస్తాబాద్**

అత్యవసరమైతే 108కి ఫోన్ చేస్తే ఆగ మేఘాల్లో వచ్చి రోగిని ఆసుపత్రికి తీసుకెళ్తుంది.. ఇది అంబులెన్స్ పని.. కానీ అంబులెన్స్ కావాలి అని ఫోన్ చేస్తే 108 వాహనాలు అందుబాటులో ఉన్న అందుబాటులో లేదని అటు నుంచి సమాధానం వస్తుంది. దీంతో చేసేది లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఉంది. ఆపదలో ప్రజలను పెద్ద ఆసుపత్రులకు చేర్చి ప్రాణాలు నిలిపే 108 వాహన అత్యవసర సేవలకు



గ్రహణం పటుకుంది.




ముస్తాబాద్ మండలంలో అత్యవసర సేవలకు వారంలో ఏదైనా రెండు రోజులలో రాత్రి 8 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు 108 వాహనంకు బ్రేక్ పడిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో అత్యవసర సేవలు సకాలంలో అందక పలువురు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు,ఇతర అత్యవసర కేసులు వస్తే జిల్లా ఆస్పత్రికి వెళ్లేందుకు 108 వాహనం ఉన్న అందుబాటులో లేదు అనడం వలన అవస్థలు పడుతున్నారు.అత్యవసర కేసులు వస్తే పక్క మండలాలైన ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, ఇతర మండలాల 108 వాహనాలను తరలిస్తు న్నారు. 25 నుంచి 30 కిలోమీటర్ల నుంచి 108 వాహనాలు ఇక్కడికి వచ్చేసరికి అరగంటకు పైగా సమయం అవుతుండడంతో అత్యవసర కేసులు తరలించడంలో ఆలస్యం అవుతుంది.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అందుబాటులో ఉన్న 108 వాహనం అందుబాటులో లేదనడానికి గల కారణాలపై స్పందించలని పలువురు కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాలలో కేజీబీవి విద్యార్థుల ప్రతిభ

**సూర్య రాజన్న సిరిసిల్ల**







మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేజీబీవీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వేములవాడ మండలం మరిపల్లి కేజీబీవీ విద్యార్థిని 974 మార్కులు సాధించగా, బైపీసీలో సిరిసిల్ల కేజీబీవీ విద్యార్థిని కే. వైష్ణవి 982 మార్కులు సాధించారు. సీఈసీలో తంగళ్ళపల్లి విద్యార్థిని ఏ. అశ్విని 913 మార్కులు సాధించగా, ఎంపీడబ్ల్యూఈలో తంగళ్ళపల్లి విద్యార్థిని రేష్మ 968 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సర ఎంపీసీ ఫలితాలలో రుద్రంగి కేజీవిబికి చెందిన కే.లహరిక 457 మార్కుల సాధించగా, బైపిసిలో మర్రిపల్లి కేజీబీవీకి చెందిన ఎన్.సుష్మిత 420 మార్కులు సాధించారు.సిఇసిలో తంగళ్ళపల్లి విద్యార్థిని జే.రమ్య 454 మార్కులు సాధించగా, ఎంపిహెచ్డబ్ల్యులో తంగళ్ళపల్లి విద్యార్థిని అర్చన 487 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం మొత్తం 356 మంది విద్యార్థినిలు హాజరవగా, 301 మంది ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో 260 విద్యార్థినిలు హాజరవగా, 193 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి సిహెచ్విఎస్ జనార్ధనరావు అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శి అదృశ్యం

**సూర్య తంగళ్ళపల్లి**




తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలో గ్రామపంచాయతీ సెక్రటరీగా పని చేస్తున్న ప్రియాంక సోమ వారం నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు సిరిసిల్ల డిఎస్పికి ఫిర్యాదు చేశారు.ప్రియాంక తిరుపతిలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కాగా పంచాయతీ సెక్రెటరీ ప్రియాంకను బద్దెనపల్లిలో కొందరు వేధింపులకు గురి చేస్తున్నట్లు,ఇంకుడు గుంతల బిల్లులు చెల్లింపులపై అందరి ముందు ఓ నాయకుడు దూషించినట్లు సమాచారం, మహిళ అధికారి పట్ల అధికార పార్టీ నాయకులు దురుసుగా ప్రవర్తించడమే కారణంగా గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.వాట్సాప్ ద్వారా నేను పని చేయను అంటూ రాజీనామా పంపినట్టు ఎంపీడీవో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- వీడ్కోలు సమావేశంలో మండల విద్యాధికారి కిషన్**

**సూర్య వేములవాడ**




ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్ అన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో మంగళవారం రోజున అపక్ చైర్ పర్సన్ మారం హరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వందనల ఆధ్వర్యంలో జరిగిన 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మండల విద్యాధికారి కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వసంత, రజిని, భవాని, సిఆర్పి సంతోషి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య సారంగాపూర్**




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి మంగళవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ భూభారతి చట్టం రైతులకు మేలు జరుగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న సాదాభాయినామాతోపాటు వివిధ రకాల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పరిష్కారం చూపుతుందన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నష్టపోయారని స్థానికంగా భూ సమస్యలు పరిష్కరించే అవకాశం లేకుండా ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 31 నాడు రెవెన్యూ రికార్డులు భద్రపరచడం ఆన్లైన్ ద్వారా ప్రజల ముందు ఉంచడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం సారంగాపూర్ మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి సీఎం సహాయనిధి చెక్కులను 51 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్ర రామచంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ సర్పంచులు గుర్రాల రాజేందర్ రెడ్డి,నాయకులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో సత్తా చాటారు.ఫస్ట్ ఇయర్ బైపిసి సాంబారు హిమవర్షిని 433/440 స్టేట్ 3వ ర్యాంక్ సాధించారు.బైపిసి ద్వితీయ సంవత్సరం గడిపెల్లి హాసిని 990/1000, ఎంపిసి సెకండ్ ఇయర్ శ్రీమంతుల లాస్య 989/1000,ఎంపిసి ఫస్ట్ ఇయర్ శ్రీపాద మీనాక్షి 462/470,బోరుగల్ల హంసిక 462/470,గుమ్ముల రోహిత462/470, చిట్యాల చరణ్య 462/470, సీఈసి సెకండ్ ఇయర్ ఆకుల సాత్విక 946/1000 మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలవగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. జగిత్యాల పట్టణానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకు రావడం మన జగిత్యాలకు గర్వకారణం అని కళాశాలను అత్యంత క్రమశిక్షణతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్‌లను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

**- కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను, కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు. జిల్లాలోని జిల్లా, డివిజన్, మండలాల్లోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం, కరపత్రాలు పంచడంతో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,దేవేందర్ రావు, ఎం.డి.ఇక్బాల్,నారాయణ,కొండాపూర్ యాకూబ్ హుస్సేన్,జాఫర్,బాలయ్య,మధుసూదన్,జలజ,విజయ లక్ష్మీ, జిల్లా, డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో పోషణ పక్షం ముగింపు, ప్రి-స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లోని 2వ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం ముగింపు, ప్రి-స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పోషణ పక్షం కార్యక్రమాలు ఈ నెల 8వ తేదీ నుంచి ఈరోజు వరకు షెడ్యూల్ ప్రకారం మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, గర్భిణిల, పిల్లల ఎత్తులు, బరువులు తీయడం, పరిశుభ్రత, రక్త హీనతపై అవగాహన కార్యక్రమాలు, స్థానిక ఆహార పదార్థాలు, చిరు ధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార పదార్థాలు తయారు చెయ్యడం, పోషణ ట్రాకర్ లో బెనిఫిషరీ మాడ్యుల్ పరిచయం, పండ్లు, కూరగాయల దినోత్సవం, స్కూల్ లలో వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, దేశీయ బొమ్మలను ప్రోత్సహించడం కార్యక్రమాలను ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించి లబ్ధిదారులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రి స్కూల్ గ్రాడ్యుయేషన్ డేలో భాగంగా ప్రి స్కూల్‌లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ నరేష్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, మండల అభివృద్ధి అధికారిని రమాదేవి, ఎంపీవో రవిబాబు, పంచాయతీ కార్యదర్శి, మండల సమైక్య అధికారి సత్తమ్మ, పోషణ అభియాన్ జిల్లా కోర్డినేటర్ మధు, సూపర్వైజర్‌లు రాజశ్రీ, పవిత్ర, లావణ్య, నిర్మల, పోషణ అభియాన్ కోర్డినేటర్ లక్ష్మణ్, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రాజేశం, అంగన్వాడీ టీచర్‌లు, ఆయాలు, ఆశలు, పిల్లలు, తల్లులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బీర్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి సెకండి యర్ విద్యార్థిని బోరే రోషిని 957 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచిం ది. అదేవిధంగా సెకండియర్ పరీక్ష ఫలితాలలో 73 శాతం, ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాలలో 41 శాతం విద్యార్థులు పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. గ్రూపుల వారిగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు. బైపిసి బోరే రోషిని 957/1000, గుమ్ముల హారిక ఎంపీసీ 925/1000,మేడి అజయ్ ఎంపీసీ 921/1000, పూడూరి శ్రీవాణి సిఇసి 830/1000, రుచిత హెచ్ఈసిలో 614/1000, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చీర్నేని రాగిణి 402/470, ఊరడి సమత 402/440, గుర్రాల రమ్య 400/500, కోట మహేష్ 261/500 మార్కులుతో ఆయా గ్రూపులలో టాపర్లుగా నిలిచారని తెలిపారు. కాలేజ్ టాపర్గ నిలిచిన విద్యార్థిని విద్యార్థులు అందరిని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అభినందించారు. గతంలో కంటే మంచి ఫలితాలు సాధించామని ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాసైన విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆదర్శ విద్యార్థులు

**సూర్యమల్యాల**



మల్యాల మండల కేంద్రంలోని నూకపల్లి ఆదర్శ పాఠశాలలో మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మార్కుల ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు.బైపిసి విభాగంలలో డి.ఈశ్వరి 965/1000, నిహారిక 945/1000, ఎంపీసీ విభాగంలో సంపత్ కుమార్ 928/1000, శ్రావణి 929/1000, సీఈసీ విభాగంలో అనిరుద్ 819 /1000 మార్కులను సాధించారు.మొదటి సంవత్సరంలో ఎంపీసీ నుండి బి.వర్షిని 461/470, బి.వైశాలి 448/470 పి. శ్రీనిధి 448/470, బైపీసీ నుండి జి వర్షిని 389/440, సీఈసీలో ఏ శరణ్య 425/500 మార్కులను సాధించారు ఇంటర్మీడియట్ సెకండియర్‌లో 96% విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరంలో 84% ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి 84% ఉత్తీర్ణత సాధించారు.ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ జి ఆదిత్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య మల్యాల**



మండల కేంద్రం చెందిన అల్లూరి శారద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి,యువజన జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, పట్టణ అధ్యక్షులు కటకం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ ఫలితాల్లో పెరిగిన ఉత్తీర్ణత శాతం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఇంటర్ మొదటి సంవత్సరానికి ఈసారి 4.65 శాతం ఉత్తీర్ణత పెరిగినట్టు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 4.4 శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మే 22 నుండి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చినట్టు అనుకుని రికౌంటింగ్ వెరిఫికేషన్ చేపించుకునేవారు ఈ నెల 30 తేదీ లోపు నిర్ణీత ఫీజు చెల్లించి ఫలితాలు నిర్ధారించుకోవచ్చన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**- ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

యాసంగి పంట కొనుగోలులో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగం పేట, నవాబ్ పేట, కలవచర్ల గ్రామాలలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.



ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్‌గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో కాసనబోయిన సురేష్, తహసిల్దార్ పి.సుమన్, వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఐకెపి ఎపిఎం గొట్టె స్వరూప, ఆర్ఐలు కె.మహేష్, గడ్డం రవిశంకర్, సిసిలు వైనాల బాపు, బత్తుల శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**






మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. సెకండ్ ఇయర్‌లో 68 మందికి గాను 47 మంది విద్యార్థులు పాసయ్యారని, అత్యధికంగా సెకండ్ ఇయర్‌లో బైపీసీలో లింగాల అన్వర్ష 944/1000, సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఓల్లాల రాజశ్రీ 910/1000 మార్కులు సాధించారని, ఫస్ట్ ఇయర్‌లో 80 మందికి గాను 22 మంది విద్యార్థులు పాసయ్యారని ముత్యాల సంకీర్తన ఎంపీసీలో 344/470, గాజుల ప్రణవి బైపీసీలో 364/440 సాధించారని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

## నల్ల హర్షితకు బైపీసీలో 991 మార్కులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపెల్లి జిల్లాలోని రాఘవపూర్ లో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, మంథనిలో సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని నల్ల హర్షితకు 991 మార్కులు పొందింది. రామగిరి మండలం పన్నూరు గ్రామ పద్మశాలి కుటుంబానికి చెందిన నల్ల శ్రీనివాస్-రజిత పెద్ద కూతురు నల్ల హర్షిత ఇంటర్మీడియట్ బై పి సి లో 991 మార్కులు పొందడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం హర్షిత ఎంబిబిఎస్‌లో సీటు పొంది డాక్టర్ అవ్వాలని కోరికతో నీట్ పరీక్షకు కరీంనగర్‌లో కోచింగ్ తీసుకుంటున్నారు. ఇదే పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మంచి కాలేజీలో సీటు పొంది వైద్య విద్యనభ్యసించి ప్రజలకు వైద్య సేవ చేయాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం గార్లు వర్షితని అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీవాణి విద్యార్థుల ప్రభంజనం


**సూర్య- సుల్తానాబాద్**



ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ వాణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రామునిపల్లి నేహా వర్మ 988, శాస్త్రి నగర్ అక్షయ 982, 978 శివకుమార్ రేగడి మద్దికుంట, ద్వితీయ బైపీసీలో 975 నజ్మీన్ సుల్తానాబాద్, 963 నిదా కణం, 963 శ్రీజ, ద్వితీయ సిఈసిలో 972 సమీరా, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 460 మనుజా సుల్తానాబాద్, 451 అక్షిత వేగురుపల్లి, 450 అభినయ కందునూరిపల్లి, ఫస్ట్ ఇయర్ బైపిసిలో 431 అక్షయ ఉప్పరపల్లె, 429 ప్రతిక్ష సుల్తానాబాద్,ఫస్ట్ ఇయర్ సీఈసీలో 459 ఆర్తి దేవి కనుకుల, అత్యుత్తమ మార్కులు సాధించారు. విద్యార్దులకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఇటుక బట్టీ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెట్టి చాకిరి, శ్రమ దోపిడికి గురి చేస్తున్న ఇటుక బట్టీ యజమానులపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు. ఈమేరకు పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం ఏఓ రజితకు వినతిపత్రం అందజేశారు. బట్టీలలో రాత్రి, పగలు తేడా లేకుండా వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని బట్టీల్లో చిన్న పిల్లలతో పని చేయిస్తున్నారని ఆలాంటి ఘటనలపై యజమానులను ప్రశ్నిస్తుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని, విచారం జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంథని ప్రభుత్వ బాలికల కళాశాల హవా

**సూర్య మంథని**



ఇంటర్మీడియట్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఏంపీసీ విభాగంలో గుండోజు శ్రీజ 470 మార్కులకు గాను 465 సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా హారిక శ్రీ 453/470, పెండ్యాల శ్రీనిధి, సిరి చందనలు 449/470, అక్షయ మహాలక్ష్మి 449/470 మార్కులు, బైపిసిలో సుధేష్ణ 394/440 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సిఈసిలో కోడెల అపర్ణ 903/1000,ఏంపీసిలో శ్రీజ 886/1000, బైపిసిలో హరిణి 837/1000 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పూల బోకెలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు పలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్ రావు, తిరుమల్, నగేష్, మౌనిక, సిబ్బంది రాజన్న, అనసూయ, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లి పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు

**- పిల్లల ప్రతిభ ఆధారంగా ఎంపిక**
**- ఉపాధ్యాయుల కృషితో ఫలితాల సాధన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం) 'ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డుకు' ఎంపికైంది. ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్‌లు మంగళవారం పెద్దపల్లి జిల్లా విద్యాశ్దాధికారి డి.మాధవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పాఠశాలలోని పిల్లలు తెలుగు, ఆంగ్లం భాషాంశాలను అనర్గళంగా చదవడంతో పాటు గణిత చతుర్విధ ప్రక్రియల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఈ అవార్డు వచ్చింది. గతంలో ఎఫ్ఎల్ఎన్ లో పాఠశాల పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచినందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ స్కూల్ అవార్డు' అందుకున్నారు. ఇప్పుడు 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 'ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు' రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, స్కూల్ చైర్మన్ పెండ్లి స్వరూప, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్.ఎం. నరెడ్ల సునీత, మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన గాయత్రి విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి లో సాన మెహవీన్ 440 మార్కులకు 436, రాణియా షిఫా 427, బి వంశిక 420 మార్కులు, ఎంపీసీలో 470 మార్కులకు అనుశ్రీ 464, శ్రీ హర్షిని 457, వందన 45 5 మార్కులతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిద్య 1000 మార్కులకు 974, బైపీసీ విభాగంలో స్పందన 1000 మార్కులకు గాను 962, ఎంపీసీలో అజయ్ 966, మేకల ఉమా 942, టి వెంకట సాయి 932 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు.

# పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూ భారతితో పరిష్కారం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతితో పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.



రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి కాసనబోయిన సురేష్, కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ ఫలితాలలో సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, చొప్పదండి**

జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల/కళాశాల, రుక్మాపూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలలో మొత్తం 48 మంది విద్యార్థులు మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా 9 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. వీరికి ఎన్ఐటీ, ఐఐఐటి, జిఎఫ్టీఐ లలో సీట్లు లభిస్తాయి.అలాగే ఐఐటీ ఎంట్రన్స్ కు అర్హులు.80 పెర్సంటైల్ పైగా ఇద్దరు, 70కి పైగా ఒక్కరు, 60కి పైగా ఐదుగురు, 50కి పైగా ఒక్కరు సాధించారు.జి. రోహన్ రాజ్-87.02, పి.శివకుమార్-82.44,







జె.నిఖిల్-76.59, డబ్ల్యూ. ధర్మ-69.23,కె. చరణ్ తేజ్-66.28, వి. వరుణ్ చంద్-65.65, జి. అజయ్-62.39, ఎల్. శ్రీరామ్-60.23, ఆర్. సాయికుమార్-53.82 సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కె.శ్రీనివాస్ ఎస్విపి, ఇంటర్మీడియట్ అధ్యాపకులు పి. దేవేందర్, కె. సతీష్, బి.అనిల్ కుమార్, ఎన్. అశోక్, కె.శ్రీధర్‌తో పాటు విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కర్నల్ కె.సి. రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అభినందించారు. సిబ్బందిని, విద్యార్థులను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ అలగు వర్షిణి,సక్రు నాయక్ జాయింట్ సెక్రటరీ, భీమయ్య జోనల్ అధికారి అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకు సాధించిన మానువాడ శ్రీవిద్య

**సూర్య కరీంనగర్ టౌన్**




శాతవాహన కాలనీ విజయపురి రేకుర్తి కరీంనగర్‌కు చెందినలయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు ప్రభుత్వ ఉపాధ్యాయులు మానువాడ శంకర్ వనజ కూతురైన మానువాడ శ్రీవిద్య ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకు సాధించి బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 సాధించి ఉత్తమ ఫలితాలను సాధించారు.ఈ అమ్మాయి గత సంవత్సరం ఇంటర్ ఫస్టియర్‌లో 440కు 436 సాధించారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించినందుకు లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన సభ్యులు,శాతవాహన కాలనీ సభ్యులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళాశాల బోధనా సిబ్బంది, శ్రీవిద్యకు శుభాభివందనాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన దొప్ప సంతోష్ కుమార్ (32)అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న కారు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ రోడ్డు పక్కన వేచివున్న సంతోష్ కుమార్‌ను ఢీ కొట్టగా ముఖం తలకు బలమైన గాయాలయి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందనీ ఎల్ఎండి కాలనీ పోలీసులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన "ఆదర్శ"విద్యార్థులు

**- రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన శ్రీజ**

**సూర్య రామడుగు**




ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. రామడుగు మండల కేంద్రంలోని తెలంగాణ (మోడల్) ఆదర్శ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. CEC ప్రథమ సంవత్సరం ఫలితాల్లో భాగ శ్రీజ 494/500 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించారు. MPCలో పుట్ట హాసిని 448/479 అదరలేని వైష్ణవి 427/470 మ్యాడారం అంజనీ సామ్య 451/470సాధించి ఫలితాల్లి ముందున్నారు. BiPCలో N.జ్యోతి 389/440జోడే హరిణి 350/440 గడ్డం నవ్య 342/440 సాధించారు. రామడుగును ఫలితాల్లో CEC మొదటి సంవత్సరంలో భోగ అర్చన 477/500, కూన రేణుక 462/500 సాధించారు. MPC ద్వితీయ సంవత్సర ఫలితాల్లో K.మహేశ్వరి 934/ 1000, S.సాయి ప్రజాలి 896/1000 సాధించారు. BiPC ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో Ch. శ్రీవిద్య 893/1000, M.ప్రణవి 829/1000 సాధించారు. CEC ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కార్తిక్ 955/1000, K.శ్రావణి 873/1000 అత్యుత్తమ మార్కులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన పిఆర్బిఎం విద్యార్థులు

**సూర్య కోరుట్ల టౌన్**














కోరుట్ల పట్టణంలోని పిఆర్బిఎం కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపీసీ విభాగంలో కుబా అంజుమ్ 1000మార్కులకు 993మార్కులు, ఎంపీసీ విభాగంలో దొంతుల కార్తికేయ 1000మార్కులకు 992మార్కులు, సీఈసీ విభాగంలో అక్ష 1000మార్కులకు 978మార్కులు, అలాగే ప్రథమ సంవత్సరం ఫలితాలలో బైపీసీ విభాగంలో గుండేటి భువన శ్రీ 440 మార్కులకు 436 మార్కులు, సీఈసీ విభాగంలో గురుడు అక్షయ 500 మార్కులకు 474 మార్కులు, ఎంపీసీ విభాగంలో కరీం అబ్దుల్ 470మార్కులకు 458 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన గంగాధర మోడల్ స్కూల్ విద్యార్థులు

**- ఏంపిసి 988 మార్కులతో టాపర్‌గా నిలిచిన మొగిలిపాలెం మేఘన**

**సూర్య గంగాధర**







ఇంటర్ ఫలితాలలో గంగాధర మోడల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి అత్యుత్తమ స్థాయిలో నిలిచారన్నారు. ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరంలో కె.కావ్యశ్రీ 464,మార్కులు సాధించగా ఎంపీసి ద్వితీయ సంవత్సరంలో ఎం. మేఘన 988 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఆర్.వర్షిణి-985మార్కులు సాదించారు. బైపీసి మొదటి సంవత్సరంలో ఎం.లోహిత-428 మార్కులు బైపీసి ద్వితీయ సంవత్సరంలో సోని-982 మార్కులు సాధించి దిటుగా నిలిచారు. సి ఇ సి మొదటి సంవత్సరంలో బి.హాసిని-450 బి.జీవిక-433 మార్కులు,సి ఇ సి ద్వితీయ సంవత్సరంలో బి.వైష్ణవి-930 సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లితండ్రులు అభినందనలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన యువకునికి కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**సూర్య కరీంనగర్ టౌన్**

హౌసింగ్ బోర్డు కాలనీలో నివసించే ఐతా సంతోష్ ఇటీవల జరిగిన బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆయన కాళ్ల వేళ్లను తొలగించాల్సిన అవసరం ఏర్పడింది. అనంతరం అత్యవసర సర్జరీ చేయించాల్సి వచ్చింది. ఈసమాచారాన్ని ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు తోట సాగర్ కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్‌కి తెలియజేయగా, వారు తక్షణమే స్పందించి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురుమల్ల శ్రీనివాస్ పాల్గొని, ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్, వ్యవస్థాపక సభ్యుడు తోట సాగర్ తో కలిసి చెక్కును కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు సంకినేని రాణాప్రతాప్, పెద్ది సందీప్, బండారి అమర్, ఎర్రోజు సాయికృష్ణలు పాల్గొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ నివాసితులు గాదర్ల మల్లేశం, బస్వ రాజు సుధాకర్, ఆదిత్య శర్మ, రంగనాయకుల శ్రీనివాస్, ఉప్పుమల్ల సంజీవ్, బొంగోని రాజు, ధర్మపురి మాధురి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు

**సూర్య జమ్మికుంట**

వ్యవసాయ మార్కెట్లలో కార్యకలాపాలను తెలుసుకోవడానికి ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రిసర్చ్ స్కాలర్స్ హర్షిత,రంజినిలు తెలంగాణ రాష్ట్రములో ఉన్న వివిధ వ్యవసాయ మార్కెట్ల ను సందర్శిస్తున్నారు. అందులో భాగముగా మంగళవారం జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్‌ను సందర్శించి రోజు



జరిగే క్రయ విక్రయాలను పరిశీలించారు. విధి విధానాల గురించి కాటన్ ఉత్పత్తి గురించి, జిన్నింగ్ మిల్స్ గురించి, తెలుసుకున్నారు. వీరి వెంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, వైస్‌చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్.మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్.రాజా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్

## - ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలి - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య రామడుగు**

రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్ధిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. దేశరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమ యంత్రం, ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామడుగు మండల కేంద్రంలో భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు అందిస్తున్న విషయాలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాజేశ్వరి ఎంఈఓ వేణు కుమార్ ఐ.ఈ.ఆర్.పి తిరుమల దేవి ప్రధానోపాధ్యాయులు పద్మజ రత్నాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు చొప్పదండిలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం,ఆర్ ఓ ఆర్ యాక్ట్ -2025 పై రైతులకు అవగాహన సదస్సును చొప్పదండి మండల కేంద్రంలోని జిఆర్ఆర్ గార్డెన్ లో బుధవారం నిర్వహిస్తామని తహసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గం లకు ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డిఓ,ఎమ్మెల్యే, ఇతర అధికారులు సదస్సుకు హాజరు అవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సవరణ

ఏప్రిల్ 18వ తేదీన వెలువడిన ప్రకటనకు సవరణ :
ప్రకటన ఇచ్చిన వారి పేరు V. జగదీశ్ చందర్ రావు, అడ్వకేట్, కరీంనగర్, సెల్ : 9849664755 కు బదులుగా కార్యదర్శి HKNS జమ్మికుంట. సెల్ 9885242529గా పరిగణించగలరు. HKNS, జమ్మికుంట.

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలోని ఎస్సార్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎస్ఆర్ కళాశాలలో జోనల్ ఇన్చార్జ్ నేదూరి తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో 990 మార్కులకుపైన 41మంది విద్యార్థులు, బైపీసీలో 4గురికి ర్యాంకులు వచ్చినట్టు జోనల్ ఇంచార్జీ తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ విభాగంలో 465మార్కులకు పైగా 63 మంది విద్యార్థులు, బైపీసీలో 435 మార్కులకు పైన ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఎంట్రన్స్ పరీక్షల్లో ర్యాంకులు సాధించి మంచి కోర్సుల్లో చేరాలని సెకండియర్ విద్యార్థులకు ఆయన సూచించారు. భవిష్యత్తుకు ఇంటర్ మార్కులు పునాది అని సూచించారు. అలాగే సెకండియర్ లో సైతం మంచి మార్కులు సాధించి విద్యాసంస్థలు పేరు నిలబెట్టాలని మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచించారు. తమ యాజమాన్యం, అధ్యాపకుల కృషితోనే ర్యాంకులు సాధించా మని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులను విద్యాసంస్థలు చైర్మెన్ వరదా రెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, డీజీఎం వాసుదేవ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినందించారు.




# ఇంటర్‌లో నాగ విశిష్టకు రాష్ట్ర స్థాయి మార్కులు

## - సత్తా చాటిన హుజురాబాద్ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్**

ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.నాగ విశిష్ట బైపిసిలో 440 మార్కులకుగాను 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. మంగళవారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో హుజురాబాద్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ సత్తాను సాధించారు.





**- రాష్ట్రస్థాయి మార్కులతో కాకతీయ**

హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. బైపిసి మొదటి సంవత్సర విభాగంలో 438 ఎస్.నాగ విశిష్ట, 437 ఏ.వైష్ణవి, 436 ఆర్.శ్లేష, 434 రూబియా ఫాతిమా, 432 హాజ్రా సదాస్, 432 నిత్యశ్రీ, ఎంపిసి విభాగంలో పి. సహస్ర, వి సంజనలు 467 మార్కులు, 466 మార్కులు కే. నీతు, 465 పి. హారిక, 463 హస్న, చరితార్థి, 462 ఏ. తనుశ్రీ, 461 పి. యశస్త్రీలు, సీసీ విభాగంలో 493 మార్కులు ఎన్. గోమతి సాధించారని కాకతీయ ప్రిన్సిపాల్ వేణు మాధవ్ తెలిపారు. ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో 989 జి నాగ లక్ష్మీ, ప్రసన్న, 985 బి. ప్రణీత, 983 వి.సన, 982 ఎం. శ్రీవర్ధన్, బైపీసీ విభాగంలో 988 బి. వైష్ణవి, 984 జే. హర్షినిలు సాధించా రని ఆయన తెలిపారు. కాగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ వేణుమాధవ్, డైరెక్టర్లు సిహెచ్. రాజేశ్వర్ రెడ్డి, కే. తిరుపతి రెడ్డి, కే. ప్రవీణ్ రెడ్డి, కే. ప్రకాష్ రెడ్డిలు అభినం దించారు.

**- మెరిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు**

ఇంటర్ ఫలితాల్లో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో మెరిశారు. ఎంపీసీలో 463 మార్కులు కె. అభిరామ్ నిలిచి కళాశాలకు పేరు తెచ్చాడని ప్రిన్సిపల్ ఆంజనేయరావు తెలిపారు. 446 మార్కులు బి. శ్రావణి, 443 మార్కులు పి. అభిరామ్, 416 మార్కులు ఆర్. వర్షిత, బైపిసిలో 379 మార్కులు జే. మాధవి, సీఈసీలో 386 మార్కులు పి. అర్చన, హెచ్ఇసిలో 400 మార్కులు టి. అఖిల సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో 879 మార్కులు కె. సిరి చందన, బైపిసి లో 873 మార్కులు మరియం, హెచ్ఈసిలో 928 మార్కులు ఎం. రాంచరణ్ లు సాధించారని ఆయన తెలిపారు.




**- మంచి మార్కులతో మైనారిటీ విద్యార్థులు**

ఇంటర్ ఫలితాల్లో హుజురాబాద్ పట్టణంలోని మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఎంపీసీ లో 440 మార్కులు రాజకుమార స్వామి, 428 మార్కులు ఎండి. గౌస్ పాషా, బైపిసి లో 376 మార్కులు ఎం. రాహుల్, 373 మార్కులు టి. కౌశిక్. సెకండ్ ఇయర్ ఎంపీసీలో 975 మార్కులు అబ్దుల్ బాసిత్, 949 మార్కులు పి. సాయి తేజ, బైపీసీలో 974 మార్కులు టి. గణేష్, 937 మార్కులు ఎండి. సలీంలు సాధించారని ఆయన తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య, చొప్పదండి**

ఇంటర్ ఫలితాలలో చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి టి.విష్ణువర్ధన్ 979 మార్కులు, ఏ సౌమ్య 928 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని గర్షకుర్తి శ్రీజకు 401 మార్కులు వచ్చాయి. ఇవే కాకుండా మరింత మంది విద్యార్థులకు మంచి మార్కులు రాగా విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఏ.శరత్ బాబు అభినందించి సన్మానించారు. కాగా 10వ తరగతి పూర్తి అయిన విద్యార్థులు చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, ఇల్లందకుంట**

మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో స్థానిక టేకుర్తి మోడల్ కాలేజీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచారని ప్రిన్సిపల్ డి. అయిలయ్య తెలిపారు.





ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన వై.రామ్ చరణ్ తేజ 1000 మార్కులకు గాను 943 మార్కులు, బి. శృతి 732 మార్కులు సాధించగా, బైపిసికి చెందిన ఆర్.ఉషశ్రీ 893 మార్కులు, టి.పల్లవి 774 మార్కులు, సిఇసి కి చెందిన జి.అమృత 665 మార్కులు సాధించారని, ఇంటర్ ప్రథమ సంవత్సరము ఫలితాలలో ఎంపిసికి చెందిన బి.మౌనిక 470 మార్కులకు గాను 411 మార్కులు, బి.హరినిత 400 మార్కులు సాధించగా బైపిసికి చెందిన వై.సూర్య తేజ 440 మార్కులకు గాను 391 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన "కస్తూర్బా" విద్యార్థినిలు

**- అత్యుత్తమ ఫలితాలు సాధించిన కేజీబీవీ**

**సూర్య రామడుగు**

రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి మంగళవారం ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించింది. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామంలోని





కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినిలు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యు విభాగంలో 500 మార్కులకు గాను హనీషా 478, షర్మిల 478, అమూల్య 478, చాందిని 478, సీఈసీ విభాగంలో త్రిష 500 మార్కులు గాను 278, ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో డి వాణి 1000 మార్కులకు గాను 903, డి వి వైష్ణవి 868, ఎంపిహెచ్‌డబ్ల్యు విభాగంలో 1000 మార్కులకు గాను ఎన్ వెన్నెల 898, ఎన్ పూజ 895 మార్కులు సాధించారు. 100% ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ కళాశాల స్పెషల్ ఆఫీసర్ కవిత తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినిలను ఉపాధ్యాయుల బృందంతో ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ట్రినిటి విద్యార్థుల విజయఢంకా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో ట్రినిటి జూనియర్ కళాశాలలు కరీంనగర్, పెద్దపల్లి విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలల విద్యార్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ, ఖచ్చితమైన ప్రణాళికతో సిలబస్ పూర్తి చేసి, తగినంత సమయం రివిజన్ కొరకు ఉపయోగించి, విద్యార్థులలో నమ్మకం కలిగించడం ద్వారా వారు ఒకరికి ఒకరు పోటీపడి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడానికి వీలయ్యింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడిలేని విద్యా విధానం మా ప్రత్యేకతని, విద్యార్థులు చదువులో ఉన్న వెనుకబాటుతనాన్ని గుర్తించి సరిచేయడం ద్వారా ఉత్తమ మార్కులు సాధించడం వీలైందని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470కి గాను G.మధురిమ 468 మార్కులు, డి. సిరి వైష్ణవ్య, ఆర్. ఉమాదేవి, వికాశ సాహి, కే.శశాంక్, ఎ. లహరిక, ఈ. అనూష, బి. వైష్ణవి, వి. అర్చన, మేకల వైష్ణవి, ఏ. హారిక, కే. శ్రీవర్ష, ఎస్. శ్రీజ, పి.రిషిక, జె.శరణ్య, ఫబిత ఐనాయత్, ఏం. రశ్మిత, జి. నేహా, పి నిఖిత మొత్తం 18 మంది 467 మార్కులు 45 మంది 466 పైన, 67 మంది 465 మార్కుల పైన సాధించారు. ప్రథమ బైపీసీ విభాగంలో పి. సహస్ర, ఎల్.హేమ నందిని 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించారు. జె. సౌమ్య, కె. విజయలక్ష్మి, సిహెచ్. హాసిని ముగ్గురికి 437 మార్కులు, 16 మంది విద్యార్థులకు 436 మార్కులు, 21 మంది విద్యార్థులు 435 మార్కులు సాధించారు. ప్రథమ సి ఇ సి విభాగంలో వైష్ణవి 496 మార్కులు, డి.రాహుల్ 490 మార్కులు, ఆర్.పి. దీపిక 490 మార్కులు సాధించారు. ప్రథమ MEC విభాగంలో భువనవిజయ్ 479 మార్కులు, ఎ. శ్రావణి 467 మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులు గానూ వి.రశ్మిత 995 మార్కులు జి.అజయ్, బి. హితేష్, సిహెచ్ బాలాజి, ఎమ్. సంధ్య, కే. ప్రణతి కే. సాయి సంహిత మొత్తం ఆరుగురు విద్యార్థులు 994 మార్కులు, 11 మంది విద్యార్థులు 993 మార్కులు 21 మంది విద్యార్థులు 992 మార్కులు, 27 మంది విద్యార్థులు991 మార్కులు 30 మంది విద్యార్థులు 990 మార్కుల పైన సాధించారు. రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో డి.జోత్స్న శ్రీ 996 మార్కులు. వి. మహతి, కే. పల్లవి 994 మార్కులు సాధించారు. 4 గురు విద్యార్థులు 993 మార్కుల పైన, 7గురు విద్యార్థులు 992 మార్కుల పైన, 12 మంది 991 మార్కుల పైన 16మంది 990 మార్కులపైన సాధించారు రెండవ సంవత్సరం సిఇసి విభాగంలో ఎ. శృతి 981 మార్కులు, ఎంఇసీ విభాగంలో రిశక శర్మ 980 మార్కులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ట్రినిటి విద్యా సంస్థలు ఉన్నత స్థాయి విద్యకు, ఉత్తమ మార్కులకు కేరాఫ్ అడ్రస్ గా మారాయని, ఈ విజయ పరంపర భవిష్యత్తులో కూడా కొనసాగుతోంది ఆశాభావాన్ని వ్యక్తం జేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు వివిధ బ్రాంచ్ ల అధ్యాపకులు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.







# ఇంటర్ ఫలితాలలో ఎస్విజేసి విద్యార్థుల మార్కుల సునామీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంగళవారం ప్రకటించబడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితా లలో కరీంనగర్ ఎస్విజెసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరీ మోగించారు. ఇంటర్ MPC ప్రథమ సంవత్సరంలో సిహెచ్.రాజశేఖర్ రెడ్డి 468, బి.వెన్నెల 466, బి. శ్రీనిత్య 466, బి.హరిణి 465, ఎన్.అరుణ్ తేజ 464, కే. సహస్ర 463, తమన్నా 463, జే.సునీల్ 462, పి. సంజన 462, ఏ. హర్షవర్ధన్ 462,BiPC విభాగంలో పి. సహస్ర 437, డి. శివకుమార్ 437, డి. శ్రీనిధి యాదవ్ 435, ఎం.స్పందన 434, అనికేత్ మిశ్రా434, ఎల్.శ్రీవల్లి 432, బి.రుచిత 431, ఎన్. నిహారిక 430 మార్కులు సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో BiPC విభాగంలో ఈ.దిలీప్ 994, జే. పద్మా రాణి 992, డి. స్ఫూర్తి992, కే.రోహిణి 989, ఈ.హర్షిత 988 MPC విభాగంలో పి.లిఖిత 992, ఎం. స్ఫూర్తి 992, ఎస్. రిషిక 991, టి.లిఖిత్ గౌడ్ 989, ఆర్.మేఘన 988, కే. కార్తీక్ 988,ఎస్. లావణ్య 987, ఎం. త్రిణి జ 987, ఎస్. రక్షిత 987 మార్కులు సాధించారు.ఇట్టి కార్యక్రమంలో కరెస్పాండ్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లా డుతూ గత గత పుష్కర కాలం నుండి రాష్ట్రస్థాయి మార్కు లను అందిస్తున్న మా ఎస్విజె విద్యా సంస్థ సాధించడం జరిగి ంది. అని ఇట్టి అద్భుత మైన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు శుభాకాంక్షలుతెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కళాశాల (CC NO. 35361), కొత్తపల్లి విద్యార్థులు మొదటి సంవత్సరం MPC లో 467, 466, 465 మార్కులు, ద్వితీయ సంవత్సరం MPCలో 990, 989 మార్కులు అదేవిధంగా మొదటి సంవత్సరం C.E.C లో 488 మార్కులు, ద్వితీయ సంవత్సరం C.E.C లో 942 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.










# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాన్వి విద్యార్థుల అఖండ విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల -డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత శాతంతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్తమ మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రాచకొండ రాజు 985, పల్లె శివరాం 975 మార్కులు, ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో పనస అజయ్ 464, దిడ్డి అభినయ్ 459,సీఈసి లో దూలం సిద్దార్థ 474 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ విద్యార్థులను వేరువేరుగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ మాట్లాడుతూ సాన్వి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ తో పాటు డిఫన్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతూనే ఇంటర్మీడియట్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడంతో పాటుగా, ఐ ఐ టీ వంటి పోటీ పరీక్షలలో కూడా ప్రతిభ కనబరచడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మోహన్ జనార్ధన్, నవీన్ జగదీశ్వర్, మమతా పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# ఇంటర్మీడియట్ ఫలితాలలో సహస్ర జూనియర్ కళాశాల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక సహస్ర జూనియర్ కళాశాలలో ఈ రోజు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి గాను జె. మధురిత్ 466 మార్కులు, పి. శ్రావణి 465 , బి. శృతి 465 ,జి. గీతిక 464, జె. స్పందన ,464 జే. రామ్ చరణ్ 460,బైపిసి విభాగంలో 440 మార్కులకిగాను బి. తేజస్విని 435 , ఎం. అనూష 430 సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను ఎం.తరుణ్ చంద్ 460 , ఎం. వైష్ణవి 457 , బి. లక్ష్మీ శ్రావణి 451 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1000 మార్కులకుగాను ఎంపీసీ విభాగంలో యు. మనస్విని 990, కే. సరస్వతి 987 బి. సంజన 984 బైపిసి విభాగంలో ఎం. సహస్ర 989 , బి. శ్రీజ 985 సిఇసి విభాగంలో ఎన్. ఆనందిత 912, ఏం. శ్వేత 912 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సంధవేణి వెంకట్, డైరెక్టర్స్ ఎస్. రమేష్, బి. ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ వి. రామచంద్ర రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.



# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలు జయప్రదం చేయండి

## – ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారత విద్యార్థి ఫెడరేషన్ జగిత్యాల కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ దేశంలో నిరంతరం విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం నినాదంతో రాజీలేని పోరాటాలు చేస్తున్నారు అన్నారు. అందరికీ విద్య అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశంలో సైంటిఫిక్ ఎడ్యుకేషన్ అందించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మూడో విశ్వాసాలను పెంచే నూతన విద్య విధానము రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది బడ్జెట్లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని పోరాటాలు చేస్తే కేవలం మూడు శాతం మాత్రమే పరిమితమయ్యారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇప్పటికే ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అనుమతి లేని పాఠశాలల్లో నెలకొల్పుతున్న విద్యాశాఖ అధికారులు చోద్యం గా చూస్తున్నారు తక్షణమే అనుమతులేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాలలపై చర్యలు తీసుకోవాలి అన్నారు. అదేవిధంగా ఫీజుల నియంత్ర చట్టం అమలు చేయాలి గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తున్నది. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. విద్యాశాఖ మంత్రి తక్షణమే నియమించాలి ప్రభుత్వ యూనివర్సిటీలను పరిరక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నది ఈ నెల 25 ,26 ,27 .తేదీలలో ఖమ్మం పట్టణంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వినోద్,కో కన్వీనర్ చందు,కమిటీ వినోద్,సామ్యూల్, రిశ్వంత్,రాహుల్, తదితరులు పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ బిజెపి శ్రేణుల నిరసన

## - తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని విశ్వహి ందూ పరిషత్ బిజెపి ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై రోహింగ్యాలు దాడులకు పాల్పడుతున్నారని పేర్కొంటూ విశ్వహిందూ పరిషత్ బీర్పూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బిజెపి సభ్యులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో నీ పలు ప్రాంతాల్లో జిహాదీలు హిందువులపై దాడులకు పాల్పడగా 12 మంది మరణించారని 500 మంది గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ అక్కడ ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడటంలో పూర్తిగా విఫలమైందని కావున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ ముంతాజ్ బుద్దిన్ తరపున కార్యాలయంలో అందుబాటులో ఉన్న మండల గిర్దావర్ రాహుల్ కు వినతి పత్రం అందించరు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రవి, బీర్పూర్ మండలం బిజెపి అధ్యక్షులు అడేపూ నర్సయ్య, ఇన్చార్జి పాత రమేష్, నాయకులు ఘర్షకుర్తి రమేష్, మామిడిపల్లి లింగన్న, కస్తూరి లక్ష్మణ్, కటిక రెడ్డి సతీష్, ఆడెపు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుములాపూర్ లో పశువైద్య శిబిరం

**సూర్య -కోరుట్ల రూరల్**



మండలంలోని గుమలాపూర్ గ్రామంలో పశు వైద్యాధికారుల నేతృత్వంలో పశువులకుగాలి కుంట టీకాలను వేశారు రెండు వందల ఎనిమిది పశువులకు టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి తెలిపారు, ఈకార్యక్రమం లో సహాయ సంచాలకులు నరేష్, మండల పశువైద్యాధికారి సంతోష్, ముప్పై నాలుగు మంది రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామం లో మంగళవారం బాధిత కుటుంబాలకు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు మ్యాదరవేని రాజు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. వారం రోజుల క్రితం సుద్దాల బుచ్చిరాజు, సుద్దాల మల్లమ్మ, సుద్దాల రత్న ల ఇల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా ధ్వంసం అయిన విషయం తెలిసిందే,ఆ కుటుంబాలకు అండగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎ ఎం సి డైరెక్టర్ హఫీజ్, మాజీ సర్పంచు దులూరి శ్రీధర్, ముంజ జలంధర్ గౌడ్, శంకర్ గౌడ్, రేహాన్, దొప్పల రాజు, ప్రణయ్, మల్లేష్, క్రాంతి, రాజేందర్, రవి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో సింగు మౌనిక 470 మార్కులకు 464 మార్కులు, బైపిసి విభాగంలో ఆర్పియా 440 మార్కులకు 425 మార్కులు,సెకండ్ ఇయర్ ఎంపిసి విభాగంలో కొమ్మనపల్లి మనోత్ర,భూపల్లి రక్షణ 1000మార్కులకు 973 మార్కులు, బైపిసి విభాగంలో 1000మార్కులకు బండి శ్రీ శరణ్య 980 మార్కులు, ఎంఈసి విభాగంలో 1000మార్కులకు చిలుక హర్షిణి 970 మార్కులు, సిఈసి విభాగంలో దువ్వాక వైష్ణవి 1000 మార్కులకు 950 మార్కులు సాధించారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అలాగే అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నలువల శేఖర్ రెడ్డి,మూసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ శ్రీ ఎస్ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎండి రయ్యాన్ ఖాన్ 991/1000, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో టి. లావణ్య 464/470, ఎస్ కీర్తి 464/470, సిఈసిలో ఎండీ ఫెరోజ్ 474/500, ఎం ఆకాశ్ 473/500 మార్కులతో సత్తా చాటారు. వీరిని కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ ,ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్, అధ్యాపక బృందం అభినందించారు

# సత్తా చాటిన సర్కారు కళాశాల విద్యార్థులు

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటినారు.కళాశాలలో ప్రథమ సంవత్సరం 88 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 69 మంది పాసైనరు.ద్వితీయ సంవత్సరంలో 76 మంది పరీక్షలు రాయగా 70 మంది పాసైనారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు తెలిపారు.కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న పెద్ది అశ్విత 440 మార్కులకు గాను 403 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపర్ గా నిలిచింది.రెండవ సంవత్సరములో ఎంపీసీ చదువుతున్న రెక్కల లీనాశ్రీ 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించి కళాశాల ద్వితీయ సంవత్సరం టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

## - ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరినగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో వాడగాళ్ల వాన

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల సమీపంలో తిరుమలా పూర్ గ్రామ శివారులో మంగళ వారం సాయంత్రం వానతోపాటు వడగాళ్లు పడడంతో పంట పొలాలు మామిడి తోటలు చేతికి వచ్చిన సమయంలో మామిడి కాయలు వరి పొలాలు నేలమట్టం అయ్యాయి. కొలకాని మహేందర్ అనే రైతు తోటలో మామిడి పంట రైతుకు చాలా వరకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరారు .

# ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మ్రోగించిన మాస్ట్రో విద్యార్థులు

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటి ంచిన ఇంటర్ ఫలితాలలో కోరుట్ల పట్టణానికి చెందిన మాస్ట్రో కళాశాల విద్యార్థులు విజయ దుందుభిని మ్రోగించారు. ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో మాస్ట్రో కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో కోరుట్ల ప్రథమ స్థానంలో నిలిచి విజయకేతనాన్ని ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో సంకోజి నిహారిక 993, స్టేట్ సెకండ్ ర్యాంక్, బైపీసీలో సాయుక్తనురైన్ 992, స్టేట్ థర్డ్ ర్యాంక్, సి ఈ సి లో బోగా మహాలక్ష్మి 984, జిల్లా టాపర్. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ఎంపీసీలో తూబా ఆనం 465,బైపీసీలో ఎండి నిషాత్ 436 స్టేట్ సెకండ్, ఉజ్మ 436, సీఈసీలో ఎంభేరి జాగృతి 489 కోరుట్ల టాపర్గా నిలిచారు. రాష్ట్ర జిల్లాస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.

# రైతు పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం లో రైతు పొలం బాట కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఏ ఈ విష్ణు తేజ పాల్గొన్నారు.వారు రైతులతో మాట్లాడుతూ.. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వాడటం వలన నాణ్యమైన విద్యుత్ని పొందగలుగుతారని మరియు మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవని అందరూ తప్పనిసరిగా కెపాసిటర్లు వాడాలని రైతులకు వివరించారు. రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుందని స్టార్టర్ బాక్సుల దగ్గర ఎర్త్ వాడాలని ఫీజుల సమస్యలు ఏవైనా ఉంటే మీకు మీరుగా కాకుండా హెల్పర్స్,లైన్మెన్ లను సంప్రదించాలని,నాసిరకం వైర్లను వాడవద్దని మంచి విద్యుత్ కొరకు నాణ్యమైన కేబుల్స్ ని కొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిసి డైరెక్టర్ అందుపట్ల అంజిరెడ్డి ఏఈ విష్ణు తేజ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా బిఎస్ఎన్ఎల్ సేవలు

## - త్వరలో 5జి ఆవిష్కరణ - బిఎస్ఎన్ఎల్ డిఈ ఎస్. బిచ్చ

**సూర్య, హుజురాబాద్**

ప్రజలకు మరింత మెరుగైన సేవలు బిఎస్ఎన్ఎల్ ద్వారా అందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని హుజురాబాద్ బిఎస్ఎన్ఎల్ డిఈ ఎస్. బిచ్చ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ ను మరింత ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో టిసిఎస్ సహకారంతో సేవలను ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఏప్రిల్ మాసాన్ని కస్టమర్ సర్వీస్ నెలగా ప్రకటించిందని అన్నారు. ఈ మాసంలో కరీంనగర్, హుజురాబాద్, పెద్దపెల్లిలో సర్వీస్ క్యాంపులు ఏర్పాటు




చేసి ఆ క్యాంపుల ద్వారా ప్రజల నుండి వచ్చే సూచనలు, సలహాలు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సర్వీస్ క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడే కాకుండా www.cfp.bsnl.co.in ద్వారా ఆన్ లైన్‌లో తమ ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ఫోర్ జి సర్వీసులను ఆత్మనిర్భర భారత్ పథకం కింద అతి త్వరలోనే 5 జి సర్వీసులుగా మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. జూన్ లోగా ఇది ప్రారంభం అయ్యే అవకాశం ఉందన్నారు. భారతీయ టెక్నాలజీ ఉపయోగించి సి డాట్ ద్వారా ప్రజలకు మొబైల్ సర్వీసులను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు కొన్ని సమస్యలను గుర్తించి టిప్ పద్ధతి ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. తక్కువ ధరకే ప్రజలకు సేవలందించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు ప్రైవేట్ సర్వీసుల కన్నా మెరుగైన సేవలు కోసం బిఎస్ఎన్ఎల్ సిమ్ములను తీసుకోవాలని, ఇంతే కాకుండా వైఫై సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నట్లు అని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో ఎస్. ఉపేందర్, ఎస్డిఈ ఆర్. సంతోష్, నవీన్ బాబు, విజయచందర్, విష్ణు ప్రసాద్, జి.టి.ఓ కిషన్ రాజు, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాములోరి హుండీ ఆదాయం రూ. 20,69,829

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం శ్రీరామనవమి-జాతర బ్రహ్మోత్సవాల హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి పర్యవేక్షణలో, ఆలయ ఈవో, రేనోవేషన్ కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించగా రూ.20,69,829 ఆదాయం,12 గ్రాముల మిశ్రమ బంగారం, 305 గ్రాముల మిశ్రమ వెండి, 225 యుఎస్ డాలర్స్, 15 అరబ్ దిర్ హార్మ్స్, 1 కువైట్ దినార్, 5 చైనీస్ యున్,1000 జపాన్ యెన్స్ వచ్చినట్లు తెలిపారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 2,94, 257 ఎక్కువ ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ, ఆలయ ఈవో కందుల సుధాకర్, రేనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, కమిటీ సభ్యులు పరమేశ్వర్, రవికిరణ్,గోపాల్ రెడ్డి, మలేష్, కిషన్ రెడ్డి, లావణ్య శ్రీనివాస్, చిరంజీవి, రామ్ రెడ్డి, నాగరాజు, మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజేందర్, తిరుపతి రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, మడిపల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి లయన్స్ క్లబ్ ఆర్థిక చేయూత

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తానా పూర్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కెందే కలమ్మ-హనుమంతుల కుమారుడు శేఖర్ అనే యువకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా శేఖర్‌ను కరీంనగర్‌లోని అపోలో ఆస్పత్రిలో చేరడంతో వైద్యులు పరీక్షించిన అనంతరం అతడి కుడి కాలును తొలగించారు. శేఖర్ మిత్రులు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్‌ను కోరగా లయన్స్ క్లబ్ ప్రతి నిధులు వెంటనే స్పందించి శేఖర్ తల్లిదండ్రులకు పది వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ వలస నీలయ్య, కోశాధికారి పూసాల సాంబమూర్తి, ఆడెపు సదానందం, మాజీ సర్పంచ్ సమ్మయ్య, బాధిత కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది మిత్రులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో సైనిక్ స్కూల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో చొప్పదండి అగ్నిమాపక అధికారి పి.పవన్ ఆధ్వర్యంలో సైనిక్ స్కూల్ లోని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలు, ఏ విధమైన అగ్ని ప్రమాదములో ఎలా నివారణ చెయ్యాలి, ప్రాక్టికల్‌గా వివరించారు.అగ్ని ప్రమాదం జరిగనా వెంటనే తీసుకోవాలిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది కె.వెంకటేష్, డి.సాగర్ఎం,మనోహర్, కె.సతీష్, టీ.సందీప్,సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- ఎంఈఓ శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, దీనిని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ధరిత్రి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిల్లలచే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విత్తన బంతుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గురించి విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్పని సరిగా వారి వారి కుటుంబ సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక కొత్త మొక్కను నాటి వాటిని పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, మచ్చ పవన్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈరోజు జీవశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం మనోజ్ కుమార్ మాట్లాడుతూ కాలుష్యకారకాల యొక్క ప్రభావాన్ని వివరిస్తూ రోజురోజుకి కాలుష్య భూతం అనేది భూమిని వెంటాడుతుందన్నారు,ఈ కారణం వల్ల నేలలోకి ప్లాస్టిక్ రేణువులు నెలలోనికి అదేవిధంగా చెరువులు,సముద్రాలు, నీటి కొలన్ను చేరి ఆహారం గొలుసులోకి ప్రవేశించి మానవుల ఆరోగ్యపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఈ దరిద్ర దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా 1972 నుంచి 193 దేశాలు జరుపుకుంటున్న అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి,నారాయణ, డాక్టర్ దేవేందర్, డాక్టర్ అనిత, రత్నప్రభ, రవళి, కృష్ణ, మౌనిక, ప్రియాంక, డిగ్రీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామభద్ర బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం

**- యువకుడి మృతి, భార్యకు గాయాలు**

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల-గుంపుల రామభద్ర బ్రిడ్జిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా యువతికి గాయాలయ్యాయి. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన నెల్లి వంశీ (24)కి ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన (స్వరూప) అర్పితతో ఇటీవల వివాహం జరిగిందని, కళ్యాణ లక్ష్మి పత్రాలపై సంతకం చేసేందుకు సోమవారం ఉదయం ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి వెళ్లి పని ముగించుకొని సాయంత్రం భార్య, భర్తలు ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో తనుగుల - గుంపుల వంతెన పై ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వంశీ మృతి చెందగా మృతుని భార్య (స్వరూప) అర్పితకు గాయాలు కాగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. వివాహం కోసమని భూపాలపల్లి జిల్లాలో సింగరేణిలో కాంట్రాక్టు పనులు చేసే వంశీ గత 45 రోజుల క్రితం ఇంటికి వచ్చి ఇక్కడే ఉండిపోయాడు. ఈ తరుణంలో ప్రమాదం జరగడంతో కొత్తగా పెళ్లైన రెండు కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి నెల్లి శంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యక్రమాలేమిటి?

**- అధికారులు చర్యలు తీసుకోవాలి**

**సూర్య, హుజురాబాద్**



ప్రజల కోసం, అధికారిక కార్యక్రమాల కోసం ఉపయోగించాల్సిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పార్టీ కార్యకర్తలకు వాడటం ఏమిటని, సంబంధిత అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే అధికారిక భవనాన్ని బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమాలకు, కార్యకర్తల సమావేశాలకు వాడటం సిగ్గుచేటని అన్నారు. అంతగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలనుకుంటే పరిపాలన నివాసం కాకుండా బయట సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అధికార దుర్వినియోగంపై అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబానికి పేరం కిషన్ ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు.మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉండగా వీరిది నిరుపేద కుటుంబం కావడంతో రాగంపేటకు చెందిన పేరం కిషన్ తల్లిదండ్రులు, భార్య జ్ఞాపకర్థం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత రాజేశం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఈ నగదు అందచేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 19 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గజ్జల శంకర్, గోపు జితేందర్ రెడ్డి, దీకొండ ప్రభాకర్, ఎండీ కరీం,దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి దంత వైద్యశాలకు పర్మిషన్ రద్దు కాలేదు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో తాము నిర్వహిస్తున్న సప్తగిరి దంత వైద్యశాలకు అన్ని అనుమతులు ఉన్నాయని పర్మిషన్ రద్దు కాలేదని డాక్టర్ జి.రామకృష్ణ తెలిపారు తన తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భవనంలో కొంత భాగంలో సప్తగిరి హాస్పిటల్ మరికొంత భాగంలో సప్తగిరి దంత వైద్యశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల సప్తగిరి హాస్పిటల్‌తో పాటు సప్తగిరి డెంటల్ హాస్పిటల్ పర్మిషన్ కూడా రద్దయిందని ప్రచారం జరుగుతున్నది కానీ సప్తగిరి హాస్పిటల్‌కు సప్తగిరి డెంటల్ హాస్పిటల్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.2012 నుండి సప్తగిరి డెంటల్ హాస్పిటల్ అన్ని పర్మిషన్లతో కొనసాగుతున్నదని స్పష్టం చేశారు.13 సంవత్సరాలుగా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్న సప్తగిరి డెంటల్ హాస్పిటల్‌పై వస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు శ్రేయోభిలాషులు నమ్మవద్దని గతంలో మాదిరిగానే ఆదరించాలని డాక్టర్ రామకృష్ణ కోరారు.

## 44వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

44 వ డివిజన్ శర్మనగర్,సాహేత్ నగర్‌లో 20 లక్షలతో మురుగు కాల్వ, సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సుడా నిధులతో నిర్మించే ఈ పనులను నెల రోజుల్లోనే పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు.వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి



సుడా పరిధిలో ఉన్న అన్ని ప్రధాన అనులన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్ర శేఖర్,మిరాజ్, మాసుం ఖాన్, డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్,ముల్కల కవిత బషీర్ భారీ జ్యోతి రెడ్డి కీర్తి కుమార్ పాల్గొన్నారు.

# పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ, సాంప్రదాయాలు నేర్పించాలి

**- తల్లిదండ్రులు విద్యార్థుల నడవడిపై దృష్టి సారించాలి.**

**- క్రీసెంట్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు. - మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉపాధ్యాయులు పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ, సాంప్రదాయాలను నేర్పించాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని క్రిసెంట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ,క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వహజాతుల్లా అయాజ్, పాఠశాల సీఈవో సయ్యద్ తహబిల్లాల్, ప్రిన్సిపాల్ నజీర్ లు హాజరై వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అతిథులను శాలువాతో సన్మానించి షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ తోపాటు పలువురు నాయకులు మాట్లాడుతూ క్రిసెంట్ పాఠశాలల విద్యార్థులు ప్రతి ఏటా అత్యధికంగా 10 జిపిఎస్ సాధించి మండలంలో ఆదర్శంగా నిలుస్తున్నారని, అందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పాఠశాల అంచలంచలుగా ఎదుగుతూ గత 20 ఏళ్ల నుండి




సేవలందిస్తూ ఎంతోమందిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో వారికి వారే సాటి అన్నారు. విద్యార్థులు అవసరాన్ని బట్టి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని దాని వలలో పడి జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఇలాంటి అలవాట్లు కలిగి ఉన్నారో వారి నడవడికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పనులలో పడి పిల్లల జాగ్రత్తల పట్ల అజాగ్రత్తగా ఉండరాదు అన్నారు. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వహజాతుల్లా అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. క్రిసెంట్ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి పాఠశాలలో అకాడమిక్ ఇయర్ లో ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దాదాపుగా 50 రకాల ప్రదర్శనలు చేసి పలువురిని అబ్బురపరిచారు. ఇందులో ముఖ్యంగా నృత్యాలు డ్రామాలు ఏకపాత్రాభినయాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, క్రిసెంట్ పాఠశాలలసీఈవో సయ్యద్ తాహబిల్లాల్, పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ నసీర్, ఇంచార్జ్ ఎండి జాఫర్, నాయకులు మద్రి సంగీత, కర్ణాకర్ రావు, ఎండి ఇబ్రహీం, నిదానపురం దేవయ్య, నారాయణ, ఉపాధ్యాయులు డైరీ రాజవీర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుంచి 16 వేలకు పెంపు

**-కనీస అర్హత 2 వేల ర్యాంకు నుంచి 8 వేల ర్యాంకు వరకు అవకాశం -ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల నుంచి 16 వేల రూపాయలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2000 లోపు నుంచి 8000 లోపు వరకు పెంచినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశపెట్టారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తింపజేశారు. అన్ని ఏరియాల నుంచి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి 6000 రూపాయలు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చింది. స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని 10 వేల రూపాయలకు పెంచారు. కాగా ఇటీవల గుర్తింపు కార్మిక సంఘం తో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుంచి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు నుంచి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీనికి సంస్థ సీఎండీ నేనావత్ బలరాం సానుకూలంగా స్పందించారు. ఆయన ఆదేశం మేరకు సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుంచి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్త య్యేంత వరకు ఏడాదికి 16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్ (ఎన్.ఐ.టి), ఎయిమ్స్, బిట్ సాట్ (బిట్స్-పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్ షిప్ ను వర్తింప జేయనున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 08 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను మంగళవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, సాయి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## మంచి నీటి పైప్ లైన్ పనులను
## పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు గ్రామం లో మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ గ్రామంలో జరుగుతున్న మంచి నీటి పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి అధికారులకు గ్రామ పంచాయతీ అదేవిధంగా ఎలిగేడు లోని అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పిల్లలు గ్రోత్ చెక్ అప్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పీ వో కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసపథకం
## దరఖాస్తుదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

**సూర్య మంథని**



రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి అర్హులను ఎంపిక చేయడానికి ధరఖాస్తుదారులకు ఈనెల 26 నుంచి 29 వరకు మూడు రోజులు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ తెలిపారు. మంథని మున్సిపాలిటి కార్యాలయం లో ఆయా బ్యాంకు శాఖల అధికారులు నిర్వహించే ఇంటర్వ్యూలకు ధరఖాస్తుదారులు తాము ధరఖాస్తులో సూచించిన బ్యాంకుల వారీగా , షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని కోరారు. 26వ తేదీ ఉదయం 10 గం.నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబి, 28వ తేదీ ఉ.10 గం. నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, 29వ తేది ఉ.10 గం.లకు నుంచి యూనియన్ బ్యాంకు,తెలంగాణ గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు శాఖలతో నిర్వహించే ఇంటర్వ్యూలో దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్, పాన్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని మునిసిపల్ కమిషనర్ కోరారు.

## గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణ పనులు చేయరాదు

**- మంథని డిఎల్పిఓ కె.సతీష్ కుమార్**

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతిలోని రికార్డులను, పారిశుద్ధ్య పనులను మంథని డి ఎల్ పి ఓ కె.సతీష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు. శెగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది కి తగు సూచనలు జరిచేశారు. వైకుంఠధామం,నర్సరీని సందర్శించి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ పథకంలో నమోదు చేసుకున్న దరఖాస్తు దారులను ఫోన్ ద్వారా సంప్రదించి ఫీజ్ చెల్లించి రెగ్యులర్ చేయించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది లు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి మండలంలో బిజెపి సత్తా చాటాలని కాల్వ శ్రీరాంపూర్ మండల ఇన్చార్జి గర్రెపల్లి నారాయణ స్వామి పేర్కొన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు బిజెపి పాలన కోరుకుంటున్నారన్నారు. ఇకనుండి ఎన్నిక ఏదైనా కమలం పార్టీ విజయం సాధించడం తథ్యం అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల ఇన్చార్జి గర్రెపల్లి నారాయణ స్వామి, కాసగోని నిర్మల, గూడెపు జనార్దన్ రెడ్డి, సకినపల్లి శంకరాచారి, చల్ల చంద్రమౌళి, సల్పాల బాలకృష్ణ, ఓర్పుల శ్రీనివాస్, ఎండి రఫీ, జంగా కిరణ్ రెడ్డి, జంగా రాజన్న ,గడ్డం అనిల్ , ముల్కోజు వెంకటేశ్వర్లు, శివ, కూస రాజు, కొమ్ము లక్ష్మణ్, మహేందర్, గుడ్ల నరేష్, మేడిపల్లి సది తదితరులు పాల్గొన్నారు.

## నాగవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు, సెంటినరీ కాలనీ కి చెందిన అడ్రియాల విటీసీ ఓవర్ మెన్ నాగవెల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు కుమారులు నాగవెల్లి మొగులయ్య,సాంబయ్య, రుద్రయ్య, రవీందర్ లను రామగిరి మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, పన్నూరు ఉప సర్పంచ్ శ్రీనివాస్, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు, పన్నూరు మాజీ ఎంపీటీసీ కాపుర బోయిన భాస్కర్, ఎర్రబెల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు గుంట నరేష్, ఎడ్ల వెంకటేష్, జంగిలి వెంకటేష్, ఆకుల రాజు, నాగవెల్లి శరత్ కుమార్, వంశీ, వాసు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే

## - ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి

**సూర్య కరీంనగర్**



హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని, హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని, కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని,రాజు ఓడించబడ్డప్పటికి, ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని, భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం, బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక, మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు. హిందూ ధర్మం,సంస్కృతి,సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించటంలో, వసుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి.ఎ.డి.నిరంజనాచారి, ఎలగందుల సత్యనారాయణలతో పాటు 65 మంది పురప్రముఖులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటి వాటికి నీరు పోయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం అని,1970లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకున్నాం అని, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం అని అన్నారు.యుఎస్ సెనేటర్,పర్యావరణ వేత్త గేలార్డ్ నెల్సన్,హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ విద్యార్థి డెనిస్ హేస్ కలిసి 1970లో దీనిని ప్రారంభించారనీ,కాలిఫోర్నియాలోని శాంటా బార్బరాలో 1960లో జరిగిన చమురు లీకేజీల్లాంటి ఘటనల కారణంగా అమెరికాలో పర్యావరణానికి కలుగుతున్న నష్టం వారిద్దరిని ఆందోళనకు గురి చేసిందన్నారు.దీంతో పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి వీరిద్దరూ ఎర్త్ డేను ప్రారంభించారన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం అన్నారు. అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే అని కూడా అంటారనీ, పర్యావరణానికి హాని కలిగించే గ్రహం, నాశనానికి దారితీసే కాలుష్యం,గ్లోబల్ వార్మింగ్,అటవీ నిర్మూలన వంటి సమస్యలపై అవగాహన కల్పించేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడతారను అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, షారు, రంజిత్, శ్రీజ, రజిత,మనీషా,ఇందుజా,సంజన,శృతి,మమత,స్రవంతి, మమత,ప్రత్యూష,అపర్ణ,రాజ్యలక్ష్మి,సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలు

**- అలరించిన పూజారుల విన్యాసాలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య, శివసత్తుల పూనకాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఎల్లమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లా పాపలు చల్లంగా ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి వేడుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ పూజారుల విన్యాసాలు, రేణుక ఎల్లమ్మ తల్లి వేషాధారణలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు మేడి అశోక్ గౌడ్, పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయ మల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశురాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకొండ సమ్మయ్య, ఏరుకొండ కొమురయ్య, తో మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- మండల విద్యాధికారి వినయ్ కుమార్**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, గొల్లవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలో బలోపేతానికి కృషి చేయాలని తమ పిల్లలకు క్రమశిక్షణ కలిగిన విద్యా ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని ఈ సందర్భంగా అన్నారు.

**- పిల్లల భవిష్యత్తు వారి చదువుపై ఆధారపడి ఉంటుంది**

**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు పాఠశాలలో అమర్చిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు వారి చదువు క్రమశిక్షణ పై ఆధారపడి ఉంటుందని పిల్లలు క్రమశిక్షణతో ఉన్నత చదువులు సన్మార్గంలో ఉండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కిలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్సై అంజయ్య,సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్. నాయకులు పులి సత్యం, బత్తుల కమలాకర్, మోతే బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ భవనం మీదనుండి పడి వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్**

రామడుగు మండలం షా నగర్‌కు చెందిన ఎడ్ల వెంకటేష్(50) అనే వ్యక్తి కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్లో భవన నిర్మాణ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి మృతి చెందినాడు. పనిచేసే సమయంలో భవనంపై నుండి క్రింద పడగా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు బాలుడు మృతి

**సూర్య వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన దార క్రాంతి రాజ్ (19) అనే బాలుడు సోమవారం ఇంటి నుండి వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాకపోయే సరికి అబ్బాయి తల్లి, బంధువులు మంగళవారం చెక్ డ్యాం చుట్టూ పక్కల వెతుకుతుండగా చెక్ డ్యాం వద్ద నీటిలో బాలుడు తేలుతూ కనిపించడంతో ఆ బాలుడిని ఒడ్డుకు తీసి చూడగా మృతి చెందిన బాలుడు దార క్రాంతి రాజ్ యేనని తల్లి గుర్తించింది. కాగా బాలుడు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ పడి ఈత రాక నీటిలో మునిగి చనిపోయినట్లు తెలుస్తుందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మృతుని తల్లి స్వప్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## టిజిఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



మంగళవారం రోజున కరీంనగర్ టిజిఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం ఎస్ఈ ఆఫీసులో ఫోన్ ఇన్ కార్యక్రమం పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు నిర్వహించినారు. ఇందులో ఫోన్ కాల్స్ సమస్యలు దరఖాస్తులు వచ్చినాయి. కరీంనగర్ టౌన్ డివిజన్, కరీంనగర్ రూరల్ డివిజన్, హుజురాబాద్ డివిజన్ లో మొత్తం కలిపి 24 ఫోన్ కాల్స్ వచ్చినాయి. ఈ సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తామని ఎస్ఈ వివరించారు ఈ కార్యక్రమంలో డిఈలు కే ఉపేందర్, జె రాజాం, ఎం తిరుపతి, SAO రాజేందర్ ప్రసాద్,ఏడీలు పాల్గొన్నారు.

## స్వర్ణయుగాన్ని తలపించిన కేసీఆర్ పదేళ్ల పాలన

**- 27న గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలి**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్**

**సూర్య రామడుగు03..**



ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్నిఏర్పాట్లుచేసుకోవాలనిసభకు ప్రజలుపార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం రామడుగు మండలం కేంద్రంలోని వైశ్యభవన్ లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందనివిమర్శించారు.ఈ 16 నెలల కాలంలో రైతులు కార్మికులు సామాన్య ప్రజలుఉద్యోగులు విద్యార్థులుసబ్బండ వర్గాలు ఆనేకకష్టాలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సూచించారు.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి**
**- మిల్లుల అలాట్మెంట్ జరగని కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలి**
**- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలి**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు



సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కొనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందు బాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిపిఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా

**సూర్య కరీంనగర్**

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. నిర్మల శుభాకాంక్షలు తెలిపారు.ద్వితీయ సంవత్సరం - జనరల్ యందు ఎంపీసీ లో గొల్లపెల్లి అభినయ 982/1000,బిపిసి లో జుబియా జైన్ 973/1000, సిఇసి లో కెకాశన్ ఉన్నిసా 944/1000, బిపిసి ఉర్దూ మీడియం లో మైరా నూరిన్ 407/440, హెచ్ ఇసి లో రుబీనా బేగం 348/500, ప్రథమ సంవత్సరం - జనరల్ యందు ఎంపీసీ లో గంట్ల సిరిచందన 460/470, బిపిసి లో షిఫా ఫాతిమా 429/440,సిఇసి లో గంగాధర జ్యోతి 471/500, వొకేషనల్ విభాగంలో కంప్యూటర్ సైన్స్ ప్రథమ సంవత్సరం లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన పాటిల్ ఆర్తి 494/500,







యంయల్ టి ద్వితీయ సంవత్సరంలో లో గడిపె హర్షిని 988/1000,ఫార్మాటెక్ ద్వితీయ సంవత్సరంలో దయామని 981/1000, యంపిహెచ్ డబ్ల్యు గ్రూప్ లో అసిఫా మెహవీష్ 980/1000, కంప్యూటర్ సైన్స్ లో బీబీ తానియా 957/1000,ప్రథమ సంవత్సరం యంపిహెచ్ డబ్ల్యు గ్రూపులో యం.శ్రీజ, యం. కార్తీక 483/500, ఓఎ గ్రూపు యందు కె.అంజలి 476/500, A&T గ్రూప్ యందు డి.మేఘన 475/500 లు ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీనియర్ అధ్యాపకులు కనకయ్య, డాక్టర్ జి.వెంకటరాజురెడ్డి, రాధాకృష్ణ, అధ్యాపకబృందం శుభాకాంక్షలు తెలిపారు.

# ఆక్టివిటీలతో కూడిన విద్యా బోధనతో విద్యార్థులకు ఆంగ్లం బాషా సులభతరం

**- నరేంద్ర లో ఇంగ్లీష్ బాషా దినోత్సవం వేడుకలు - అద్భుతంగా విద్యార్థులు ప్రయోగాలు తయారు**
**- కలర్ ఫుల్ చార్టులతో విద్యార్థుల ఆకర్షణ - అలరించిన ఇంగ్లీష్ డే పాటలు**

**సూర్య గంగాధర**

విద్యార్థులు ఆంగ్లం సులభంగా నేర్చుకోవాలంటే ఆక్టివిటీస్ తో కూడిన విద్యాబోధన అవసరమని పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం అన్నారు.గంగాధర మండలం లక్ష్మీ దేవిపల్లి నరేంద్ర విద్యాలయం హై స్కూల్ లో మంగళవారం ఇంగ్లీష్ డే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల చార్టులను తయారుచేసి స్టేజిపై తోటి విద్యార్థులకు వివరించారు ఆంగ్ల రచయిత విలియం షేక్స్ పియర్ జన్మదినం సందర్భంగా వేడుకలు జరిపారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో పతిభ ప్రదర్శించారు. లో కాస్ట్ నో కాస్ట్ పరికరాలతో ఆంగ్ల అక్షరాలు రాసి ప్రదర్శించారు. పరికరాలు తయారు చేసి ప్రదర్శించారు. సంభాషణలతో, స్కిట్,స్టేజ్ పై ప్రదర్శించారు. చార్టులపై వివిధ రకాల బొమ్మలు వేసి వాటిని స్టేజిపై ఆంగ్లంలో వివరించారు. ఉపాధ్యాయులతో సంభాషించారు. విద్యాపాటలతో ఆనందంగా గడిపారు. విద్యార్థులు చూపించిన సృజనాత్మకతను



పాఠశాల కరస్పాండెంట్ గుజ్జుల గోపాల్ రెడ్డి, ,అధ్యాపక బృందం, తల్లితండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ఇంటర్ రిజల్ట్స్... విద్యార్థిని ఆత్మహత్య

**సూర్య పాలకుర్తి.**




ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం పాలకుర్తి మండలం లో చోటుచేసుకుంది. స్థానిక జీడీ నగర్ గ్రామపంచాయతీకి చెందిన తాపల్ల ఎల్లయ్య గంగమ్మల కూతురు తాపల్ల శశిరేఖ (17 )రాజన్న సిరిసిల్ల జిల్లా మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుంది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో శశిరేఖ ఒక సబ్జెక్టులో ఫెయిల్ అవడంతో తీవ్ర మానసిక వేదనకు గురైంది. తనతో చదువుతున్న అందరూ ఉత్తీర్ణులవటం తాను ఒక్కతే ఫెయిల్ పట్లఅవ్వటం అవమానంగా భావించి ఎవరు లేని సమయంలో ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. శశిరేఖ ఇద్దరు సోదరులలో ఒకరు ఉద్యోగం చేస్తుండడం మరొకరు త్రిబుల్ ఐటీ లో విద్యనభ్యసిస్తుండడం నేపథ్యంలో తాను ఫెయిల్ అవ్వటం పట్ల మానసికంగా కృంగిపోయి ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది. శశిరేఖ మృతి పట్ల కాలనీలో విచారం వ్యక్తం అయింది. ఇంటర్మీడియట్ రిజల్ట్స్ ప్రకటించిన మొదటి రోజే ఓ విద్యార్థిని బలి కావడం పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేశారు. బసంత నగర్ ఎస్సై ఆర్ స్వామి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒక్కగానొక్క కూతురు ఆయుష్ అర్ధాంతరంగా ముగిసిపోవడంతో ఎల్లయ్య గంగమ్మల రోదనలు అందరినీ కదిలించాయి.

# ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిన ప్రభుత్వ విప్ ' ఆది '

**- 10 కోట్లతో బాలికల హాస్టల్ మంజూరు**
**- విద్యార్థులు హర్షం**

**సూర్య వేములవాడ**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల హాస్టల్ నిర్మాణానికి 10 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల జారీ చేశారు. కాగా గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కలశాల ప్రిన్సిపల్,విద్యార్థినీలు కళాశాలలో హాస్టల్ వసతి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, హాస్టల్ నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం అందజేయగా, వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా, తక్షణమే స్పందించి హాస్టల్ నిర్మాణం కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేయించారు. కాగా బాలికల హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాదకద్రవ్యాల నివారణకై విస్తృత ప్రచారాలు

**- ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, హుజురాబాద్**



సమాజానికి నష్టం కలిగించే మాదకద్రవ్యాల వినియోగం, నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ శివారులోని కేసి క్యాంపులో గల ఏసిపి కార్యాలయంలో ఏడిసిఏస్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు యాంటీ డ్రగ్ కంట్రోల్ సభ్యులకు సమన్వయం ఉండడం కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగిన నష్టం పై విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు, సోషల్ మీడియాలో గోడచిత్రాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో నిఘా పెంచేందుకు సాంకేతికత వినియోగం, పెరిగిన గస్తీలు, కమ్యూనిటీ వాచ్ ప్రోగ్రామ్‌లు వంటి వ్యూహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్లూ కోల్ట్ బృందాలు విద్యాసంస్థలను నియమితంగా సందర్శించి ప్రాముఖ్యత కలిగిన పోలీసింగ్ నిర్వహిస్తాయని, ఏడిసి సభ్యులకు ప్రస్తుత మాదకద్రవ్యాల రకాలపై, వాటి మూలాలు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్డిపిఎస్ చట్టంలోని సంబంధిత విభాగాలు, శిక్షల గురించి విద్యార్థులకు, ఇతర సమాజ సభ్యులకు తెలిసి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల సమస్యను సమగ్రంగా ఎదుర్కొనడం కోసం ఆరోగ్య, విద్య, సామాజిక సంక్షేమ శాఖల మధ్య అంతర శాఖల సమన్వయం అవసరమని అన్నారు. సమాజంలో మాదకద్రవ్య వాడకానికి కారణమవుతున్న సామాజిక ఆర్థిక అంశాలపై గుర్తించాలన్నారు. దీర్ఘకాలిక పరిష్కారాల కింద విద్య, ఉద్యోగావకాశాలు, సామాజిక మద్దతు వ్యవస్థలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పోలీసులు, సభ్యులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే "భూభారతి"

**- "ధరణి"ని బంగాళాఖాతంలో కలిపిన రేవంత్ రెడ్డి.... పెండింగ్ భూ సమస్యలకు భూ"భారతి"తో మోక్షం..**

**- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**

**సూర్య, రామడుగు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన ధరణిని సీఎం రేవంత్ రెడ్డి బంగాళాఖాతంలో కలిపాడని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం రామడుగు మండలం షా నగర్ గ్రామంలోని లక్ష్మీ గార్డెన్ లో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులనుఅధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని అన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బంగాళాఖాతంలో ధరణిని కలిపామన్నారు. ఎంతోమంది మేధావులు రైతు సంఘాల నాయకులు అధికారులతోచర్చించి వారి నిర్ణయం మేరకే మెరుగైన ఆర్ఆర్ చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని అమలుపరిచారన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారత చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా



పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందనిఅన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి oదని అన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని తమ ప్రభుత్వం వరిని ప్రోత్సహించడంతోపాటు సన్న వడ్లను పండించే రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడఇస్తున్న విషయాన్ని గుర్తు చ చేశారు.రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

**భూ సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు**

**- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

ప్రభుత్వం తీసుకున్న భూభారతి - కొత్త ఆర్వోఆర్ చట్టం లో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గతంలో ధరణిలోని పొరపాట్లు సరిదిద్దేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికి అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కాం మయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని అన్నారు. గత ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కాకుండా ఉన్నాయనివీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండంతలు అప్పీల 3 అవ్వవస్థతో రైతులు ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన ఏ అవసరం దాదాపు ఉండదని " తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆర్డీవో శ్రీ మహేశ్వర్ తాసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాజేశ్వరి మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి వ్యవసాయ అధికారిని త్రివేదిక వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాకు చేత కాదా...

# మాకన్నా ఎక్కువ అనుభవం ఉన్నోడివా.

**- కాంగ్రెస్ కార్యకర్తల కష్టార్జిత ఫలితమే ఈ ప్రభుత్వం.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పై మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ఫైర్.**

**సూర్య, జగిత్యాల**

తాను అభివృద్ధి చేస్తున్నాను అంటూ వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకుంటూ కాంగ్రెస్ కార్యకర్తల కష్టార్జిత ఫలితమైన ఈ ప్రభుత్వంలో చేరి రాజకీయం చేస్తున్నాడని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పై మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జై భీమ్ జై సంవిధాన్ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మండిపడ్డారు. టిఆర్ఎస్ పది సంవత్సరాల అరాచక పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు పోరాటం చేశారని దాని ఫలితంగా సాధించుకున్న ప్రభుత్వంలో చేరి ఎమ్మెల్యే తన వ్యక్తిగత ప్రయోజనాలను సాధించు కుంటూ ప్రజలను, కార్యకర్తలను అభివృద్ధి పేరిట వంచిస్తున్నారని జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శిం చారు. పది సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేయడంలో తీవ్రంగా విఫలమైన ఎమ్మెల్యే నేడు ఆనాటి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరితే ప్రజలు అంగీకరించరని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానమే తమ విధానమని ఆయన మార్గ నిర్దేశంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేస్తున్నాడని జీవన్ రెడ్డి అన్నారు. తాము కష్టపడి పార్టీని నిర్మించుకుంటే ఎవరో వచ్చి తమకు అడ్డుపడుతూ తన రాజకీయ ప్రయోజనాలు



సాధించుకునేందుకు అభివృద్ధి పేరిట డ్రామాలు ఆడడం ప్రజలు సహించరని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అడ్డుపడుతూ తమ కాళ్లలో కర్రలు పెడుతున్న వారి కర్రల కంటే తమ కాళ్లు బలంగా ఉన్నాయ ని వారి కర్రలను విరిచి ముందుకు వెళ్తామని జీవన్ రెడ్డి ఉద్వేగ భరితంగా ఎమ్మెల్యేను విమర్శిం చారు. జై బాపు..జై భీమ్ జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ నగర్ నుంచి మంచినీళ్ల బావి వరకు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాదయాత్రలో వందలాది మంది పాల్గొని, రాజ్యాంగ పరిరక్షణ చేపడుతామని నినదించారు. బాపు..జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం ఇంచార్జి దినేశ్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకు లతో ప్రతిజ్ఞ చేయించా రు.రాజ్యాంగబద్ధంగా నీతి ,నిజాయితీ గా అధికారం పొందితేనే నిజమైన అధికారం అన్నారు. రాజీవ్ గాంధీ రాజ్యాంగాన్ని ప్రజల తీర్పును గౌరవించి, ప్రతిపక్షంలో కూర్చున్నారని గుర్తు చేశారు. అధికారం ప్రధానం కాదు రాజ్యాంగ నిబంధనలు, నీతి నిజాయితీ ప్రధానమని కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీ కట్టుబడి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు, మాజీ కౌన్సిలర్ నక్క జీవన్, గిరిధర్, గుంటి జగదీష్ , పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత, మాజీ కౌన్సిలర్స్ అనుమల్ల జయశ్రీ రఘు, రేణుక మొగిలి, పద్మ సింగరావు, బదుగు పద్మ రాజేందర్, గుగ్గిల్ల హరీష్, కమల్ , మైనార్టీ నాయకులు ఎం ఏ బారీ, నీలం పెద్దలు, మాజీ కౌన్సిలర్ గోపాల్, గంగారాం, యాదవ సంఘం పెద్దలు. రాజం. కొమరయ్య. రెడ్డి. వడ్డెర సంఘం హనుమంతు , గంగాధర్, విజయ్, గిరిధర్. దివాకర్, చంద్రయ్య, తిరు పతి, అనిల్, శివ, మధు, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్, పులి రాము, రఘువీర్ గౌడ్, గుండ మధు, ద్యావర శ్రీనివాస్, జిల్లా గంగాధర్, నాగేంద్ర, యువజన కాంగ్రెస్ నాయకులు వినుత్న రెడ్డి, బీరం రాజేష్, స్వామిరెడ్డి పరిక్షిత్ రెడ్డి, ప్రదీప్, కొంద్ర రాజేష్, మధు, మానపురి మహేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## చిలుక వాగు ఆక్రమణకు యత్నం

**- సమగ్ర విచారణకు డిమాండ్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులో రైతులకు నీటి అవసరాలు తీర్చే చిలక వాగును కొంత మంది వ్యక్తులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, వెంటనే సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి చిలకవాగు ను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల, రైతుల సాగు, తాగు నీటి అవసరాలు తీర్చే చిలుక వాగును కొంత మంది వ్యక్తులు తమ స్వార్థం కోసం వాగు ప్రాంతాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చిలక వాగు పరిసర ప్రాంతాలను ఆక్రమించి నిర్మాణాలు జరుగుతున్నాయని, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు పలువురు చేశారు. పత్రికల్లో సైతం ఈ వార్త ప్రచురితం అయ్యింది. వెంటనే రెవిన్యూ, సర్వేయర్ అధికారులు వచ్చి సర్వే చేసి ఒకవైపు హద్దులు నిర్ణయించారు. కాగా అధికారులు వెళ్లిన కొన్ని రోజుల తర్వాత తిరిగి గుర్తు తెలియని వ్యక్తులు చిలుక వాగు పరిసర ప్రాంతాల్లో మట్టిని పోసి వాగు స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య ఆరోపిస్తున్నారు.

**సమగ్ర విచారణ జరిపించండి.....**

చిలక వాగు హద్దులను నిర్ణయించి, వాగు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు రెవిన్యూ, ఇరిగేషన్, సర్వేయర్ అధికారులు సమన్వయంగా విచారణ జరిపి ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకొని వాగులు కాపాడాలని సమ్మయ్య కోరారు.

## సింగరేణి సంస్థను పరిరక్షించుకుందాం

**- టిబిజికెఎస్ యూనియన్ ఆందోళన కార్యక్రమాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ లలో మంగళవారం టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థను పరిరక్షి ంచుకుందామని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాలతో సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, కార్మిక సంక్షేమ చర్యలు చేపట్టడం, భావితరాలకు జీవనోపాధి కల్పించడం, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలం లో పాల్గొనకుండా ఉండాలని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయడం పలు అంశాలపై ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల గనుల మేనేజర్ లకు వినతి పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, జెటుకు శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, వివి గౌడ్, గొర్రె క్రాంతి యాదవ్, గట్టు శ్రీను, శ్రీధర్, సందీప్, రాజయ్య,సురేష్, వెంకటేష్, సంతోష్, సాయి, కళ్యాణ్, రవీందర్ రెడ్డి, అల్లం తిరుపతి, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్, చుక్కల కుమార్, మల్లేష్, పోతురాజు రవి, కూతాటి వెంకటయ్య, గుర్రాల చంద్రశేఖర్, బండి బాబురావు, చిలకలపల్లి శ్రీనివాస్, దంగేటి శ్రీనివాస్, నరసింగరావు, అట్ల రాజయ్య, సారి పెల్లి తిరుపతి, లింగాల శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య, తోనరావుపేట**



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మరిమడ్లలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్ హాజరై.. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... క్రమశిక్షణ ఉన్నత స్థాయికి ఎదగడానికి సోపానమని , విద్యార్థిని విద్యార్థులు చట్టాల గురించి అవగాహన పెంచుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని , సోషల్ మీడియాని దూరంగా ఉంచడం, యోగ అభ్యాసం వల్ల భావోద్వేగాలు నియంత్రణలో ఉంచుకొని చక్కగా చదువుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత విద్యాభ్యాసం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలకు ఆమె సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు , జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, లోక ఆదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, ,ఆదెపు వేణు కాలేజ్ ప్రిన్సిపల్ రాం సూరత్ యాదవ్, వైస్ ప్రిన్సిపల్ భావన, రజినీకాంత్ స్వామి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం

**-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




**సూర్య, సెంటినరీ కాలనీ**

నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి కాసనబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్, ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో ఎంజిటి, సానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టుల భర్తీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అంతర్గతంగా వివిధ పోస్టుల భర్తీకి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్(ఇంటర్నల్) గ్రేడ్-డి కింద 10 పోస్టులను, మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ(ఎంజిటి) గ్రేడ్ ఈ-2 కింద 35 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్య

**- ముందస్తు బడిబాట కార్యక్రమంలో ప్రకటన**

**- ఎంఈఓ విజయ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఉంటాయని అలాగే నాణ్యమైన విద్య లభిస్తుందని కమాన్పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కమాన్పూర్ మండలంలోని నాగారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యొక్క కరపత్రాలు ఆవిష్కరించి బడిబాట ర్యాలీ నిర్వహించారు. అలాగే గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల కల్పించే సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్ లతో పాటు రుచికరమైన సమతుల మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో ఏర్పాటు చేస్తూ, వారానికి 3 కోడిగుడ్లు, బలవర్ధక రాగి జావా ను అందిస్తుందని తెలిపారు. విద్యా వ్యవస్థలో కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా వృత్యంతర శిక్షణ తరగతులకు హాజరయ్యే, సుశిక్షితులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉండడం వలన బోధన బట్టీ విధానం లో కాకుండా కృత్యాధార బోధన చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.శ్రావణ్ కుమార్, సహ ఉపాధ్యాయులు మల్లేష్ గోదారి, లక్ష్మీరాజం, మాధవి రమేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కేంద్ర గ్రంథాలయమును సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షించారు. గ్రంథాలయ పనులలో నిర్లక్ష్యం వహించవద్దు అని డిఈని ఆదేశించారు.ఆ తర్వాత ఇద్దరు కలిసి గ్రంథాలయం మొత్తం కలియ తిరుగుతూ గ్రంథాలయంలో గల విద్యార్థులు చిన్నారులతో ముచ్చటించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలను తొందరగా పరిష్కరించాలని గ్రంథాలయ సంస్థ ఉద్యోగులను ఆదేశించారు.

## గ్రంథాలయానికి పుస్తకాల అందజేత...

**సూర్య కరీంనగర్**



కరీంనగర్, పట్టణంలోని భగత్ నగర్ సిద్ధార్థ హైస్కూల్ లో తెలుగు ఉపాధ్యాయినిగా పని చేస్తున్న గోవర్ధన ఆముక్త మాల్యద ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా 16,987 రూపాయల విలువచేసే 262 పుస్తకాలను మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సరితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆముక్త మాల్యద గారు మాట్లాడుతూ గతం లో కూడా తను గ్రంథాలయానికి పుస్తకాలు అందచేసనని తాను సేకరించిన పుస్తకాలు పఠనార్థులకు అందించడం ఎంతో తృప్తిగా ఉందన్నారు ఈ సందర్భంగా గుంథాలయ సంస్థ చైర్మన్ సభు మల్లేశం, కార్యదర్శి సరిత, సిబ్బంది, పలువురు పాఠకులు సాహత్యా భీమానులు అముక్త మాల్యదను అభినందించారు.

## బాధితురాలికి నలుబాల వేణుగోపాల్ ఆపన్న హస్తం

**- ఐదు రోజులుగా రోడ్డు పక్కన మకాం - వృద్ధాశ్రమానికి తరలించిన అధికారులు**

**సూర్య, హుజురాబాద్**



గత ఐదు రోజులుగా తిండి, తిప్పలు లేకుండా హుజురాబాద్ సబ్ రిజిస్టార్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న ఓ వృద్ధ మహిళను మంగళవారం సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ గమనించి ఆమెకు ఆపన్న హస్తం అందించారు. వివరాలలోకి వెళితే... జమ్మికుంట మండలం మాచినపల్లి గ్రామానికి చెందిన పూలవేన సారమ్మ అనే వృద్ధ మహిళ జమ్మికుంట రోడ్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ తలదాచుకుంటుంది. ఆ ప్రాంతవాసులు ఎవరడిగినా ఏమి మాట్లాడక మౌనంగా ఎక్కడో దగ్గర ఉంటుంది. కాగా మంగళవారం సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ ఆ వృద్ధ మహిళ విషయం తెలిసింది. ఐదు రోజులుగా తిండి లేక ఉంటున్న ఆ మహిళ దీనస్థితిని గమనించి వెంటనే ఆమెకు భోజనం తినిపించి ఈ విషయాన్ని ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ పోలీసులు సారమ్మ వద్దకు వచ్చి ఆమె వివరాలు తెలుసుకున్నారు. హుజురాబాద్ సిడిపిఓ మరాటి సుగుణ, అంగన్ వాడి సూపర్వైజర్ పద్మ, సబితలు వచ్చి వృద్ధ మహిళ వివరాలు తెలుసుకొని కరీంనగర్ లోని వృద్ధాశ్రమానికి వాహనంలో తరలించారు. కాగా వృద్ధ మహిళ దీనస్థితిని గమనించి సాయం అందించిన వేణుగోపాల్, రవీందర్, అజయ్, నాగరాజు లను పలువురు అభినందించారు.

## మృతుడు కుటుంబానికి బియ్యం అందించిన మధుసూదన్ రెడ్డి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలం రావుపేట గ్రామానికి చెందిన పురాణం సాగర్ 35 ఈనెల 18న లక్ష్మీపూర్ గాయత్రి వరద కాలువలో పడి మృతి చెందారు .. మృతుడికి భార్యఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా మృతుడి నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మైత్రి జైపాల్ రెడ్డి సంఘం సభ్యుడు ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందించి ఉదారతను చాటుకున్నారు. మనసున్న మారాజులు ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బంధువులు వేడుకుంటున్నారు

## భూక్య తిరుపతి నాయక్ ను పరామర్శించిన బోయిన్పల్లివినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**



కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ ఇటీవలే ప్రమాదవశాత్తు కాలి కి ఫ్రాక్చర్ అయి గాయపడినారు అని తెలుసుకొని శాంతినగర్ లోని వారి స్వగృహంలో కలిసి మాజీ ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ పరామర్శించినారు. ప్రమాదం జరిగిన విషయాల గురించి తెలుసుకున్నారు.వారితోపాటు టిఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు చాంద్ పాషా గుర్రాల జయప్రకాశ్ రెడ్డి రేణిగుంట రాజు రవి నాయక్ తిరుపతి నాయక్ సలీం సంపత్ వాజిత్ శశి ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల లో అనారోగ్యం తో బిజెపి సీనియర్ నాయకుడు ఎల్లంకి ప్రసాద్ మృతి చెందగా మంగళవారం బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ బాధితు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. అయన వెంట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా నాయకులు గొట్టె రామచంద్రం, బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుతీగల జయశ్రీ,మాజీ వైస్ ఎంపిపి తీగల రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జిన్నా అనిల్, నాయకులు దుర్గం తిరుపతి బూతు అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలి

## - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్

**సూర్య, వేములవాడ:**
కనుమరుగై చితికి పోతున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఈబీసీల బ్రతుకుల బాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి పూర్వ వైభవం తేవాలనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పోలాస నరేందర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమొదంకై ఢిల్లీలో దీక్ష చేపట్టిన సిద్దేశ్వర్ దీక్షను కేంద్ర మంత్రుల హామీతో విరమింపజేయాలనీ, రాజీవ్ యువవికాసం పథకం ద్వారా సబ్సిడీపై ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు ఇచ్చే రుణాలు పెంచాలన్నారు.అత్యంత వెనుకబడిన వర్గాలయిన ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ,బీసీ , ఈబీసీ కులాలకు చెందిన కులవృత్తులకు ఆదరణ, ఆర్థిక సహాయం కరువై రోజు రోజుకు కుల చేతి వృత్తులు కనుమరుగై, ఉపాధి కోల్పోయి జీవనోపాధి కష్టంగా మారి బ్రతుకే బరువై కొన్ని కుటుంబాలు గల్ఫ్ దేశాలకు వెళ్ళుచున్నారని వాపోయారు. మరి కొన్ని కుటుంబాలు దిక్కు తోచక ఉపాధి లేక చిన్న చిన్న కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని అన్నారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల కుల వృత్తులు యధావిధిగా కొనసాగుటకు, అంతరించిపోతున్న వివిధ కులాల కుల చేతి వృత్తులకు పూర్వ వైభవం వచ్చుటకు,గతంలో మాదిరిగా కుల చేతి వృత్తులు చేసుకుంటూ దర్జాగా జీవనాన్ని సాగించుటకు గాను కులాల వారీగా ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి తగినన్ని నిధులు కేటాయించాలని, గతంలో మంజూరు చేసిన ఫెడరేషన్లను ఆర్థిక కార్పొరేషన్లు గా మార్చాలని,కార్పొరేషన్లకు విధి విధానాలను నిర్ణయించి, పాలక మండల్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువవికాసం పథకం పేరుతో సబ్సిడీ రుణాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఈబీసీ తదితర వర్గాలనుండి ధరఖాస్తులు తీసుకుంటుండడాన్ని బీసీ సాధికారిత సంఘం హర్షించుచుండెనని నరేందర్ అన్నారు.ఇట్టి రాజీవ్ యువవికాసం పథకం ద్వారా అత్యంత వెనుకబడిన వర్గాలవారికి స్వయం ఉపాధికి ఇచ్చే సబ్సిడీ రుణం రూ.4 లక్షలు కులవృత్తికి సంబంధించిన మిషనరీల కొనుగోలుకు ఏమాత్రం సరిపోనందున సబ్సిడీ రుణాలను



మరింత పెంచాలని ,కులాల వారిగా అన్ని కులాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఉన్నచో,అట్టి కార్పొరేషన్ల ద్వార గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ ద్వార రుణం తీసుకోవచ్చునని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేషన్ల ద్వారా అత్యంత వెనుకబడిన వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అట్టి కార్పొరేషన్ల ద్వార యువతకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేకుండా, వడ్డీ లేని రుణాలను అందిస్తామని కామారెడ్డి సభలో సీఎం ప్రకటించిన విషయాన్ని నరేందర్ గుర్తు చేశారు. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఆమోదం పొందాలని గత 20 రోజులనుండి డిల్లీలో ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన బీసీ హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్య పరిస్తితి విషమించకమిందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు హామీ ఇచ్చి దీక్షను విరమింప జేయాలని కేంద్ర మంత్రులకు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

### లక్షలాదిగా తరలివెళ్దాం..రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

#### -మాజీ ఎంపీ వినోద్ కుమార్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఈనెల 27న వరంగల్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం ఆంధ్ర పాలకుల కబంధహస్తాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఒకే ఒక్కడుగా కేసీఆర్ ముందడుగు వేసి చరిత్ర సృష్టించాడని అన్నారు.20 సంవత్సరాల క్రితం ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించినప్పుడు ఏప్రిల్ 28 రోజున సమైక్య పాలకులైన వైయస్ రాజశేఖర్ రెడ్డి,చంద్రబాబులు ఆ పార్టీ మూడునాళ్ళ ముచ్చటే అంటూ తాటాకు అక్షరాలతో పత్రికల ద్వారా విషం చిమ్మారని గుర్తు చేశారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఒక్కడిగా బయలుదేరిన కేసీఆర్ వెంట మూడు కోట్ల ప్రజలు అండగా నిలిచారని,పార్టీ ఆవిర్భావం నుండి ఎక్కడ ఏ సభ పెట్టిన ఏ పార్టీకి రానంత జనం తరలి వస్తున్నారని వినోద్ కుమార్ అన్నారు.ఈనెల 27న వరంగల్ లోని ఎలుకతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వారికి కావలసిన అన్ని సౌకర్యాలు పార్టీ తరఫున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందనివారు అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహ రావు,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జిందాం కల,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్,ఆకునూరి శంకరయ్య,బోల్లి రామ్మోహన్,మాట్ల మధు,దిడ్డి రాజు,బత్తుల వనజ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

**సూర్య, వేములవాడ**





ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆయుర్వేదిక్ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రాజు, కోటేశ్వర్, సలాం, బాలచందర్, హామీ, జ్యోతి,శిరోమణి, శ్రీలత, స్వరూప, వైద్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఛలో వరంగల్ సభకు తరలిరావాలి

#### - బీఆర్ఎస్ నేత చెల్మెడ నరసింహారావు


**సూర్య, వేములవాడ**



ఈ నెల 27న ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో వేములవాడ రూరల్ మండల కేంద్రం నుండి కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండల నాయకులతో కెసిఆర్ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. బహిరంగ సభ వేదిక ద్వారా కెసిఆర్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అనంతరం చల్మెడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు మండల ప్రజాపతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో సహస్ర ప్రభంజనం

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఇంటర్ ఫలితాలలో సిరిసిల్ల పట్టణంలోని సహస్ర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.బైపీసీ ద్వితీయ సంవత్సర విభాగంలో బి.ప్రశాంతి 1000/994 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచారు.జి. భాగ్యలక్ష్మి 982,కీర్తన 959,రిజ్వాన 948,హరిని 924 మార్కులు సాధించారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం.కావ్య 989,వి.అక్షిత 987,డి.సాత్విక 969,ఓ.ఐశ్వర్య 962,కే.హర్షిత్ 959,జి.రామ్ చరణ్ 951 మార్కులు సాధించారు. సిఇసి ద్వితీయ సంవత్సరం విభాగంలో ఓ.అక్షయ 954,ఏ.నీలిమ 946 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో 470/460 వై. గంగోత్రి,జి. సౌమ్య 452,డి. కీర్తన 451,డి. శరణ్య 451 మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో 440/429 పి.అక్షయ,జి.అంజలి 426, జి.సిరి 415 మార్కులు,సిఇసి మొదటి సంవత్సరం విభాగంలో 500/486 జి. నిహారిక,జి.సాహితి,బి. లౌక్య 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు.వీరిని కళాశాల యజమాన్యం అధ్యాపక బృందం అభినందించారు.

### గర్జనపల్లి పాఠశాలలో ధరిత్రి దినోత్సవం

#### - భూతాపం నివారించడానికి చెట్ల పెంపకమే శరణ్యం

#### - విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ పాఠశా లలో మంగళవారం ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవుని స్వార్థం కోసం ప్రకృతి వినాశనం చేస్తూ, భూతాపాన్ని పెంచుతున్నా మని, దీనికి నివారణగా చెట్ల పెంపకం ఒక్కటే శరణ్యం అన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా, వర్షాభావ పరిస్థితులు తలెత్తకుండా, భూమి వేడెక్కకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు. వట్టెముల నుండి అనంతపెళ్ళకు అక్రమంగా ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 02 యుఏ 6856 నెంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో ట్రాక్టర్ పట్టుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పృధ్విధర్ గౌడ్ తెలిపారు. అక్రమంగా ఇసుక ,మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

### శ్రావణ నక్షత్రాన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ వెంకటే శ్వర స్వామి కళ్యాణ ం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సాయం సంధ్య వేళ శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణోత్ముల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవారి కల్యాణానికి భక్తులు భారిగా తరలివచ్చి సామూహిక పారాయణం గావించారు.వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

### అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ వేడుకలు

**సూర్య రుద్రంగి**



పోషన్ పక్వాడ్ లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, చింతమాణితండా, గైదిగుట్టతండా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రంలో మంగళ వారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వడ్, పోషణ పక్షం కార్యక్రమం ఏర్పాటు చేసి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు శారీరక, మానసిక, భాషాభివృద్ధి,సృజనాత్మకత, సామాజిక అభివృద్ధి పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆటపాటల ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్య అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల, జ్యోతి, అంబటి సరిత, అనసూయ, కవిత, శారద, నిర్మల, గంగామణి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయు మాధవి, వందన, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.